
6

## అంత్యక్రియలకూ తప్పని తిప్పలు


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 26 అక్టోబర్ 2025 | ■ 13 పేజీలు



10

# యువత భవితపై రమ్మీ కల్చర్

- తెలంగాణలో ఆన్‌లైన్, రమ్మీ నిషిద్ధం..
- ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసలవుతున్న టీనేజీ కుర్రాళ్లు
- ప్రతీ రోజు చేతులు మారుతున్న లక్షల రూపాయలు
- మంచిర్యాల, నిర్మల్ జిల్లాలోనూ ఇద్దరు యువకులు ఆన్‌లైన్‌లో డబ్బులు పోగొట్టుకొని ఆత్మహత్య..
- కన్నవారికి శోకం మిగుల్చుతున్న బెట్టింగ్ భూతం..

అత్యాధునిక టెక్నాలజీతో వస్తున్న సెల్‌ఫోన్ రాకాసి నుంచి యువతను ఆ భగవంతుడే కాపాడాలి.. ఏకీకారణ్యంలో కూర్చున్నా.. సిగ్నల్ ఉంటే చాలు.. ఎటువంటి సైట్‌నైనా చూసే అవకాశం అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది.. టెక్నాలజీ ఎంత ఉపయోగపడుతుందో అంతే అనర్థాలకు దారి తీస్తోంది.. తక్కువ ధరలకు 4జీ, 5జీ స్మార్ట్ ఫోన్‌లు లభిస్తుండటంతో కుర్రాళ్లు ఆన్‌లైన్ ఆటలకు అలవాటు పడుతున్నారు. రమ్మీ కల్చర్, ఆన్‌లైన్ గేమ్‌లు యువత భవితపై పెనుప్రభావం చూపుతున్నాయి. అందుబాటులో ఉన్న సాంకేతికతను ఉపయోగించుకొని నిషేధించబడిన రమ్మీతో పాటు ఆన్‌లైన్ గేమ్‌ల ద్వారా నిత్యం లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రమ్మీ కల్చర్, ఆన్‌లైన్ గేమ్ యువత భవితను ఛిద్రం చేస్తోంది. తెలంగాణలో నిషిద్ధ రమ్మీ కల్చర్‌కు టీనేజీ కుర్రాళ్లు బానిసలుగా మారుతున్నారు. సాంకేతికను ఉపయోగించుకొని నిషేధించబడిన రమ్మీ కల్చర్ ద్వారా ప్రతీ నిత్యం యువత లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు.. గతంలో మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకు చెందిన ఓ యువకుడు, నిర్మల్‌కు చెందిన ఓ యువకుడు ఆన్‌లైన్‌లో గేమ్ ఆడి రూ.15 లక్షల వరకు అప్పులపాలై బలవన్మరణానికి పాల్పడ్డారు.



## బెంబేలెత్తిస్తున్న 'పెద్దపులి'

- పులి దాడిలో 4ఎద్దులు మృతి ■ పులి సంచారంతో భయాందోళనలో గిరిజనులు
- అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు ■ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచన
- పులి పాదముద్రల గుర్తించిన అటవీ అధికారులు ■ పులి పట్టుకునేందు చర్యలు..

పులి దాడిలో నాలుగు ఎద్దులు మృతి చెందిన ఘటన ఆదిలా బాద్ జిల్లా గాదిగూడ మండలం ఖాడోడి గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. బాధిత రైతు గేడం తులసి రామ్ తెలిపిన వివరాలు.. ప్రతి రోజు మాదిరిగానే వ్యవ సాయ పనుల నిమిత్తం ఎద్దులతో పొలానికి వెళ్లానని, ఎద్దు లు మేత తింటున్న సమయంలో ఒక్కసారిగా పులి దాడి చేసిందని తెలిపారు. నాలుగు ఎద్దులు అక్కడిక్కడే మృతి చెందాయని వివరించారు. వాటి విలువ రూ.లక్షా 25 వేలు ఉంటుందని రైతు తెలిపారు. గాదిగూడ ప్రజలు పులి సంచారంతో భయాందోళనకు గురవుతున్నారు.

## ఏసీబీకి చిక్కిన కుమ్రంభీం డీసీవో

మంచిర్యాల జిల్లాలో ఏసీబీ అధికారుల దాడులు అవినీతి అధికారుల గుండెల్లో పరుగులు పెట్టిస్తున్నాయి. శనివారం మంచిర్యాల జిల్లా సహకార శాఖ అధికారి రాథోడ్ బిక్కు నాయక్ పట్ట ణంలోని తన నివాసం వద్ద రూ.2 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. జిల్లా సహకార అధికారి కార్యాలయంలో విచారణ చేపట్టారు.



## ఆదిలాబాద్ పట్టణాబివృద్ధికి రూ.15 కోట్ల నిధులు



**ఎమ్మెల్యే పాయల్ శంకర్**

పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తాజాగా రూ.15 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ వెల్లడించారు. పట్టణంలో వివిధ 52 అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని మే 17వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ మేరకు సచివాలయంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు ఎమ్మెల్యే కు అందజేశారు. ఈ నిధులతో పలు వార్డుల్లో సీసీ రోడ్లు, మురికి కాలు వలు, బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు గాంధీ పార్క్ అభివృద్ధి పనులు చేపట్ట నున్నట్లు తెలిపారు. ఈ నిధులను మున్సిపాలిటీలో ప్రాథమిక సదుపా యాల అభివృద్ధికోసం వినియోగించనున్నట్లు పేర్కొన్నారు.

# బెంబేలెత్తిస్తున్న 'పెద్దపులి'

- పులి దాడిలో నాలుగు ఎద్దులు మృతి
- పులి సంచారంతో భయాందోళనలో గిరిజనులు
- అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు
- పులి పాదముద్రల గుర్తించిన అటవీ అధికారులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన





**ఆదిలాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

పులి దాడిలో నాలుగు ఎద్దులు మృతి చెందిన ఘటన ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం ఖాడోడి గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. బాధిత రైతు గేడం తులసి రామ్ తెలిపిన వివరాలు.. ప్రతి రోజు మాదిరిగానే వ్యవసాయ పనుల నిమిత్తం ఎద్దులతో పొలానికి వెళ్లానని, ఎద్దులు మేత తింటున్న సమయంలో ఒక్కసారిగా పులి దాడి చేసిందని తెలిపారు. నాలుగు ఎద్దులు అక్కడిక్కడే మృతి చెందాయని వివరించారు. వాటి విలువ సుమారు రూ. లక్షా 25 వేలు ఉంటుందని రైతు తెలిపారు. గాదిగూడ ప్రజలు పులి సంచారంతో భయాందోళనకు గురవుతున్నారు. బాధితుడు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహారాష్ట్రకు సరిహద్దు ప్రాంతం కావడంతో అటునుంచి పులి వచ్చి ఉంటుందని, వ్యవసాయ పనులకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. పులిని పట్టుకునే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పేందోర్ సంతోష్, ఆదివాసి నాయకులు ఘటన స్థలానికి వెళ్లి బాధిత రైతును పరామర్శించారు. ప్రభుత్వపరంగా నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

**కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో...**

కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా అడవుల్లో మళ్లీ పెద్ద పులి గర్జిస్తోంది. దీంతో పల్లెల్లో భయాందోళన మొదలైంది. నవంబరు నుంచి జనవరి వరకు పులులు జతకట్టే సమయం. ఆ సమయంలో వాటి సంచారం ఎక్కువగా ఉంటుంది. ఈసారి మాత్రం అక్టోబరులోనే పులుల సంచారం కనిపిస్తోంది. వారం వ్యవధిలోనే రెండు చోట్ల పశువులపై దాడులు చేశాయి. అటవీశాఖ అధికార యంత్రాంగం అప్రమత్త మైంది. అటవీ సమీప గ్రామాల్లో డప్పు చాటింపుల ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. జిల్లాలో సాధారణంగా ఏటా నవంబరు నుంచి జనవరి వరకు పులి సంచారం ఎక్కువగా ఉంటుంది. పులులు జతకట్టే సమయం కావడంతో మహారాష్ట్ర నుంచి పులుల రాకపోకలు పెరుగుతుంటాయి. జిల్లాలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకుంటాయి. గతంలో ఇదే సీజన్ లో పులులు దాడులు చేసిన ఘటనలు ఉన్నాయి. నాలుగైదు ఏళ్లుగా పశువులపై దాడులు పెరిగాయి. అదే సమయంలో పత్తి చేలల్లో పని చేస్తున్న వ్యవసాయ కూలీలపై కూడా పులులు దాడి చేశాయి. పులుల దాడిలో పలువురు మృతి చెందారు. గత ఏడాది నవంబరు 28న కాగజ్‌నగర్ మండలంలోని నజ్రూల్‌నగర్‌లో పత్తి ఏరుతున్న మోహర్లే లక్ష్మిపై పులి దాడి చేసి చంపింది. సిర్పూర్(టి) మండలంలోని దుబ్బగూడ గ్రామంలో పత్తి చేలలో ప త్తి ఏరుతున్న రైతు సురేష్ పై దాడి చేసి గాయపరి చింది.

**కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో..**

కాగజ్‌నగర్ డివిజన్‌లో ఇటీవల రెండు చోట్ల పశువు లపై పులులు దాడులు చేశాయి. సిర్పూర్(టి) మండ లం చీలపెల్లిలో అక్టోబరు 3న ఎల్పుల తిరుపతికి చెందిన లేగదూడపై పులి దాడి చేయడంతో మృత్యు వాత పడింది. అక్టోబరు 10న నవేగాం గ్రామంలో శివరాంకు చెందిన ఎద్దుపై పులి దాడి చేసి చంపేసింది. ఈనెల 13న దహెగాం మండలం బిబ్రా అటవీ ప్రాంతంలో పులి పాద ముద్రలను అదికారులు గుర్తించారు. పులుల సంచారంపై అటవీ సమీప గ్రామ ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. కాగజ్‌నగర్ అటవీ డివిజన్‌లో పులుల సంచారం పెరిగిన నేపథ్యంలో అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. పులి సంచారం ఏ ప్రాంతంలో ఉందన్న విషయాన్ని ట్రాక్ చేస్తున్నారు. పులి సంచారానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. ఇదే సమయంలో పులి వల్ల మనుషులకు, పశువులకు ఎలాంటి హానీ జరుగకుండా చర్యలు తీసుకుంటున్నా రు. సిర్పూర్ (టి) మండలం మాకిడి, చిలపల్లి, కాగజ్‌నగర్‌లోని పెద్దరాస్ పల్లి, సార్‌సాల, అనుకొడ, దహెగాం మండలంలోని బీబ్రా, మురళీగూడ తదితర ప్రాంతాల్లో డప్పు చాటింపులు చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ప్రస్తుతం రైతులు పత్తి ఏరే సమయం కావడంతో రైతులు వ్యవసాయ కూలీలు చేలలోకి వెళ్ల తప్పని పరిస్థితి. పులుల సంచారం కూడా పెరుగుతుండడంతో రైతులు ఆందోళనకు గుర వుతున్నారు. పశువుల కాపరులు, రైతులు, వ్యవసాయ కూలీలు జాగ్రత్తగా ఉండాలని, అటవీ పరిసర ప్రాంత ప్రజలు రాత్రి వేళల్లో బయటకు రాకూడదని అధికారులు సూచిస్తున్నారు.

# పత్తి కొనుగోళ్ల విషయంలో అసత్య ప్రచారాలకు తావు ఇవ్వొదు

- పత్తి కొనుగోళ్లలో నష్టం జరగకుండా పటిష్ట చర్యలు
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు అక్టోబర్ 27, 2025 నుండి ప్రారంభం కానున్నాయని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం రైతులకు ఎంఎస్‌పీ (ఎంఎస్పీ) ధర లభించేలా సీసీఐ కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా పత్తి కొనుగోళ్లు "కపాస్ కిసాన్ యాప్" ద్వారా మాత్రమే జరగాలని ఆదేశాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో సాంకేతిక అంశాలను ముందుగానే పరీక్షించేందుకు మార్కెట్ యార్డులో ట్రయల్‌రన్ నిర్వహించబడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈఓ ల ఆధ్వర్యంలో 10 మంది రైతులను ఎంపిక చేసి, వారి పత్తిని గ్రామాల్లో ఆరబెట్టి తేమ శాతం 8% నుండి 12% మధ్యగా నిర్ధారించారని, అక్టోబర్ 24న జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదిలాబాద్-ఏ ఆదిలాబాద్-బీ కొనుగోలు కేంద్రాలను ప్రాథమికంగా ప్రారంభించినట్లు తెలిపారు. అక్టోబర్ 27వ తేదీ నుండి ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రైతులు, జిన్నింగ్ మిల్ యజమానులు, సీసీఐ ప్రతినిధుల సమక్షంలో వేలం పాట ద్వారా ప్రైవేట్ ధర నిర్ణయించబడుతుందని పేర్కొన్నారు. అక్టోబర్ 27 నాటికి ఆదిలాబాద్‌లో ఏ,బీ కేంద్రాలలో మొత్తం 252 మంది రైతులు స్లాట్లు బుక్ చేసుకున్నారని, మొత్తం సుమారు 8,128 క్వింటాళ్ల పత్తి కొనుగోలు జరగనున్నట్లు తెలిపారు. ఎవరైనా వాస్తవాలను తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయకూడదని, అసత్య ప్రచారాలకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి, మద్దతు ధర విషయంలో ఎటువంటి అన్యాయం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కొనుగోలు కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రైతు ప్రతినిధులు హాజరయ్యారన్నారు. రైతులు అవాస్తవాలను నమ్మవద్దని నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు.



## నిర్మాణ పనులను
# వేగవంతం చేయాలి
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు మరింత వేగవంతమైన, సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో 129.25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, గుత్తేదారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బైక్ పైనుంచి జారి పడి
# ఆశా వర్కర్‌కు తీవ్ర గాయాలు

**బెజ్జూర్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మండలం మోసం గ్రామం పంచాయతీలో బెజ్జూర్ మండలం ముంజంపల్లి గ్రామానికి చెందిన తోటపల్లి సత్యనారాయణ, తోటపల్లి చంద్రకళలు కాగజ్‌నగర్ వెళ్తుండగా, శనివారం బైక్‌పై నుంచి తోటపల్లి చంద్ర కళ ప్రమాదవశాత్తు పడిపోయారు. దీంతో తోటపల్లి చంద్రకళకు తీవ్ర గాయాలయ్యాయి. కాగజ్‌నగర్ నుండి బెజ్జూరుకు వీధుల నిర్వర్తించేందుకు వస్తున్న ఎంపీ డీవో బిఎస్ ప్రవీణ్ కుమార్, ఏపీవో రాజన్నలు, బైక్‌పై పడి తీవ్ర గాయాలైన చంద్రకళను తన వాహనంలో కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. కాగా తోటపల్లి చంద్రకళ ముంజంపల్లి ఆశా వర్కర్‌గా పనిచేస్తున్నారు.



# నేరాల నిర్మూలన లక్ష్యంగా పోలీసులు



**మందమర్రి, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

పోలీస్ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని యాపల్ మరియు అంగడి బజార్ ఏరియాలలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో మందమర్రి సర్కిల్ సబ్-ఇన్స్పెక్టర్లు, సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజలతో మాట్లాడటం జరిగింది. సరైన వాహన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. ఒక బెల్ట్ షాపులో అక్రమంగా విక్రయిస్తున్న 29.10 లీటర్ల లిక్కర్‌ను (19,897/- రూపాయల విలువగల) స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు ఉన్నాయనే అనుమానం ఉన్న ప్రదేశాలలో నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని పేర్కొంటూ, గ్రామాలలో కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఎవరైనా కొత్త వారు అద్దెకు వస్తే వారికి సంబంధించిన పూర్తి సమాచారం తీసుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు. గంజాయి సేవించడం వల్ల యువత నిర్వీర్యం అవు తుందని తెలిపారు. ఎవరైనా గుడుంబా తయారు చేసినా లేదా అమ్మినా వారిపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరిం చారు. ఏవైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, దేవపూర్ ఎస్సై గంగారం, రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్, కాశీపేట ఎస్ఐ ఆంజనేయులు, మందమర్రి అదనపు ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎలాంటి పొరపాట్లు లేకుండా

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

## వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**మంచిర్యాల, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీలో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీలో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీలో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీలో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఏ జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సీ, క్యాటగిరిలలోని ఓటర్లను కేటగిరికు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఆ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బిఎల్ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్ఓలు, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ సూపర్వైజర్లతో నిరంతర సమీక్షా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్ణయించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పద్ధతిగా అమలు చేయాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ బిఎల్ఓలు, బిఎల్ఓ సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాస రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## మొక్కజొన్న కొనుగోలు

# కేంద్రం ప్రారంభం

**జైనూర్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్ అన్నారు. శనివారం జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం గిడ్డంగుల వద్ద పాక్స్ చైర్మన్ కొడప హన్నుపటెల్ తో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అనుమతించిన గోదాములలో కనీస మద్దతు ధర కల్పించి పంట ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం క్వింటాల్ మొక్క జొన్న కు రూ. 2400 గిట్టుబాటు ధర చెల్లిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగించాలని కోరారు. రైతులు మొక్క జొన్న పంటను 14 శాతం తేమ మించకుండా అర బెట్టి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, మార్క్ ఫేడ్ ప్రతినిధి నరేష్,ఏఈఓ మెస్రం రాము, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లింగు, కృష్ణ, ధర్మారావు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతను అడ్డుకున్న బీజేపీ

## సీపీఐ(ఎం) మండల కార్యదర్శి లింగన్న

**జన్నారం, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కాకుండా చేసిన బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఖరి నశించాలని సీపీఐ(ఎం) జన్నారం మండల కార్యదర్శి కొండ గొర్ల లింగన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ.. 42% బీసీ రిజర్వేషన్ల చట్టబద్దత కల్పిస్తూ రాజ్యాంగంలోని 9 షెడ్యూల్లో చేర్చాలన్నారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్రంలోని బీజేపీ చెందిన 8 ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 ఎమ్మెల్యే లు, ముగ్గురు ఎమ్మెల్సీలు వెంటనే రాజీనామాలు చెయ్యలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 50% నిబంధనను ఎత్తి వేయాలని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వద్దకు అఖిల పక్షాన్ని తీసుకువెళ్ళాలన్నారు.




రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు వారికి గుణపాఠం చెప్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు అంబటి లక్ష్మణ్, కూకటికారి బుచ్చయ్య, ఎస్కే అబ్దుల్లా, జయ, గుడ్ల రాజన్న, కుమార్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసానికి మరో ముగ్గురు వ్యక్తులు బలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
సైబర్ మోసాలకు బలి కాకూడదని అధికారులు, అనుభవజ్ఞులు ఎంత చెప్పినా ఎక్కడో ఒక చోట మాత్రం మోసపోతూనే ఉన్నారు. మోసపోయే వాళ్లు ఉన్నంత వరకు మోసం చేస్తూనే ఉంటారు. తాజాగా కాగజ్‌నగర్‌కి చెందిన ముగ్గురు వ్యక్తులు మోసపోవడం గమనార్హం. రోజు రోజుకు టెక్నాలజీ పెరుగుతున్న నేపథ్యంలో మోసాల కొత్త తరహాలో జరుగుతు న్నా యి. సైబర్ నేరగాళ్లు మాత్రం మోసాలకు



పాల్పడి డబ్బులు దండుకుంటే.. అమాయక ప్రజలు డబ్బులు పోగొట్టికొని ఇబ్బందులు పడుతున్నారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు ఫోన్ చేసి సైబర్ మోసగాళ్లు 2లక్షల 30వేలు కాజేశారు. వారిలో ఇద్దరూ వ్యాపారులు ఒకరి వద్ద నుంచి రూ.90వేలు, మరో వ్యక్తి వద్ద నుంచి 70వేలు, ఓ ఉద్యోగి నుంచి 70వేలు కాజేశారు. ఈ మేరకు బాధితులు శనివారం కాగజ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు పోలీసులు వెల్లడించారు.



## ఉపాధి హామీ పనుల్లో

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

## ఎంపీడీవో రాజేశ్వర్

**మందమర్రి, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ స్పష్టం చేశారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులపై అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జాబ్ కార్డులున్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని సూచించారు. నర్సరీలలో మొక్కలను సంరక్షించే చర్యలు చేపట్టాలని సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీరేందర్, రాజేష్, రమేష్, సురేష్ ఉపాధి హామీ పథకం ఈసి మధు, టిఎలు రాజన్న, కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు లింగయ్య, సత్యనారాయణ రాజేందర్ లు పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన..**
మండలంలోని పులిమడుగు గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎంపీడీవో రాజేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జ్ఞానేశ్వర చారికి విద్యార్థుల సన్మానం

**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
పట్టణానికి చెందిన ఉదారి జ్ఞానేశ్వర చారి విజయవాడలోని కే.ఎల్ విశ్వవిద్యాలయం నుండి పీహెచ్.డి పట్టాను ఇటీవల సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్నేహితులు, కుటుంబీకులు ఆయనను సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇందులో భాగంగానే శనివారం శ్రీ గోపాలకృష్ణ విద్యా మందిర్ 1998-99 బ్యాచ్ మిత్ర బృందం పట్టణంలోని సంజయ్ నగర్ లో గల చారి నివాసానికి వెళ్లి దంపతులను ఇద్దరిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి

## ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సత్యనారాయణ

**మందమర్రి, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
సింగరేణిలో గత ఆరు నెలలుగా నిలిచిన మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న కార్మిక వారసులకు ఉద్యోగాలు కల్పించాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం కలిసి 6 నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించకుండా మెడికల్ దందా, విజిలెన్స్ ల పేరిట బోర్డ్ నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికే జరిగిన మెడికల్ బోర్డులో ఇన్వాలిడేషన్ అయి ఉద్యోగం చేయడానికి సిద్దంగా ఉన్న డిపెండెంట్ లకు పోస్టింగ్ లు ఇవ్వకుండా వారిని మానసికంగా ఆర్థికంగా నష్టపరస్తున్నారని ఆయన ఆవేదవ వ్యక్తం చేశారు. వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఇదివరకు జరిగిన మెడికల్ బోర్డులో ఇన్వాలిడేషన్ అయిన వారి డిపెండెంట్లకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. అలాగే మైనింగ్ స్టాప్ ఉద్యోగులకు మెడికల్ అయిన వారికి ఒప్పందం ప్రకారం సూటబుల్ జాబ్ సర్కులర్ ను విడుదల చేయాలన్నారు. లేకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, అవసరమైతే సమ్మె




చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశం లో వైస్ ప్రెసిడెంట్ నాథుని సుదర్శన్, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, క్లబ్ సెక్రటరీ పి బాణయ్య, కేకే5 ఫిట్ సెక్రటరీ గాండ్ల సంపత్, రాజేశ్వర్ రావు, జెట్టి మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు.

# సమగ్ర ఓటరు జాబితాను తయారు చేయండి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**నిర్మల్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్) ఓటర్ల జాబితాను ఖచ్చితత్వంతో, పకడ్బందిగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులు ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2002లో రూపొందించిన ఎస్ఐఆర్ జాబితాను 2025 ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఎస్ఐఆర్-2002 మరియు ఎస్ఎస్ఆర్-2025 లింకేజీ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల సహకారంతో క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ చేపట్టాలని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002



ఎస్ఐఆర్ డేటాను 2025 ఎస్ఎస్ఆర్ డేటాతో సరిపోల్చి, రెండింటిలోనూ ఉన్న పేర్లను మినహాయించి, 2002 తర్వాత కొత్తగా నమోదైన ఓటర్ల వివరాలను భౌతికంగా మరోసారి ధృవీకరించాలని ఆయన సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్ఓలు, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ సూపర్వైజర్లతో నిరంతర సమీక్షా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్ణయించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పద్ధతిగా అమలు చేయాలని సూచించారు. కేటగిరీ–'ఏ'లోని వివరాలను నిర్ధారించి, 'సి', 'డి' కేటగిరీ వివరాలతో అనుసంధానం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్ఫరాజ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదే

**బోథ్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

బోథ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ ఆడే గజేందర్ అన్నారు. నేరడిగొండ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. గ్రామాల్లో ఏసమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## బీసీ జేఏసీ కార్యవర్గం ఎన్నిక



**ముథోల్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

ముధోల్ మండలంలోని చించాల గ్రామంలో బిసి నాయకుల ఆధ్వర్యంలో గ్రామ బీసీ జేఏసీ సంఘం కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ బిసి సంఘం గౌరవ అధ్యక్షులుగా పీసర సాయినాద్ గౌడ్, అధ్యక్షులు కన్నోల రఘువరన్, ఉపాధ్యక్షులు గోనెసాయిలు, పెండ్యాల సాయినాథ్, కోశాధికారి లచ్చారాం, ప్రధానకార్యదర్శి గట్టు పెల్లిరాందాస్, సహాయకార్యదర్శి బైరోల్ల సాయినాథ్, సలహాదారులు లక్ష్మణ్, భీమేందర్, సాయినాథ్, వెంకటి, పెక్కింటి అంజయ్య, రాజెశ్వర్ లను ఎన్నికైనట్లు వారు తెలిపారు.

## మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

**మందమర్రి, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని పాలచెట్టు పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం నుండి బెల్లంపల్లి మండలంలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వరకు నవంబర్ 5న చేపట్టనున్న మహా పాదయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్ర ను విజయవంతం చేయాలని మహా పాదయాత్ర నిర్వాహకులు రామటెంకి దుర్గరాజ్ కోరారు. శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ లో మహా పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. పాదయాత్ర ఉదయం 8.30 గంటలకు పాలచెట్టు ప్రాంతం లోని పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమవుతుందని, పాదయాత్రలో పాల్గొనే భక్తులకు భగవద్గీత అందించ బడుతుందని తెలిపారు. పాదయాత్రలో పాల్గొనే భక్తులకు కన్నాల రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కమాన్ వద్ద అల్పాహారం అందించడం జరుగుతుందన్నారు. కార్తీక మాసం సందర్భంగా ఈ పాదయాత్రను చేపడు తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో న్యాయవాది రాములు, ధర్మజాగరణ ప్రముఖ పైడిమల్ల అరుణ్ కుమార్, జాడి సత్యన నారాయణ, బానేష్‌లు పాల్గొన్నారు.




## జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన విద్యాధికారి



**బజార్‌హత్నూర్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం జిల్లా ఇంటర్ విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా టీచింగ్ డైరీ, అడ్మిషన్ రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించి తరగతి గదులను, సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలని మంచి ఫలితాలను సాధించాలని పేర్కొన్నారు. అధ్యాపకులు ఈ విద్య సంవత్సరం కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కళాశాల అభివృధికి పాటుపడాలని తెలియజేశారు. అంతేకాకుండా సైన్స్ విద్యార్థులకు ప్రాక్టీకల్స్ సకాలంలో చేయించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ కే సునీల్, డి ఐ ఈ ఓ ఆఫీస్ సూపర్డెంట్ మోహసీన్, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు అమరుల త్యాగాలను స్మరించుకోవాలి

**తాండూర్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

ప్రజలను అన్ని విధాల కాపాడేందుకే పోలీసులున్నారని తాండూర్ ఎస్సై కిరణ్‌కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా శనివారం పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ, పౌరులు పొందాల్సిన సేవలు, చట్టాల గురించి వివరించారు. డయల్ 100, షీ టీం. సైబర్ క్రైమ్ డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, విహెచ్ఎఫ్ సిట్, టెలికాన్ఫరెన్స్, ఆయుధాలు భద్రపరచు రూమ్, సీసీ కెమెరా కమాండ్ కంట్రోల్ రూంపై అవగాహన కల్పించారు. మైనర్లు డ్రైవింగ్ చేయవద్దని, మోటర్ వాహనాల చట్టాలు, వివిధ రకాల బందోబస్తు, సమాజంలో పోలీసుల పాత్ర, కర్తవ్యాలపై విద్యార్థులకు వివరించారు. నేర నివారణలో పోలీసుల పాత్రను తెలిపారు. ఏదైనా నేరం జరిగినప్పుడు వెంటనే ముందుగా వారికి సమాచారం అందించాలని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు.







## కులవివక్ష హత్యను నియంత్రించడంలో విఫలం

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

కులవివక్ష హత్యను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆరోపించారు. శనివారం దహేగాం మండలంలోని గేర్రె గ్రామంలో మామ చేతులో దారుణ హత్యకు గురైన గర్భిణీ మహిళ తెలండీ శ్రావణి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రావణి హత్య జరిగి వారం అవుతున్నా.. పోలీసులు ఎందుకు మిగతా నిందితులను అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. గిరిజనుల పై చిన్నచూపా..? లేక పోలీసుల నిర్లక్ష్యమని అని ప్రశ్నించారు. మామ సత్తయ్యతో పాటు భర్త శేఖర్. కుటుంబ సభ్యులందరూ కలిసి పథకం ప్రకారం.. శ్రావణిని హత్య చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 140 పైగా కులవివక్ష హత్యలు జరిగాయని తెలిపారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారి ఈ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేంటనే నిందితులపై ఎస్సీ, ఎస్టీ కింద హత్య కేసు నమోదు వారందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం, 5 ఎరాకల భూమి, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసి బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## గర్భిణిలు పౌష్టికాహారం తీసుకోవాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

రూరల్ మండలంలోని లోహరా, తిప్పా గ్రామాల్లో వైద్య సిబ్బంది శనివారం పర్యటించారు. ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ మహిళలకు వ్యాక్సిన్ అందజేశారు. హెల్త్ సూపర్వైజర్ సుభాష్ మాట్లాడుతూ.. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. ఎం.యల్ హెచ్.పి. మోహిజోద్దీన్, హెల్త్ అసిస్టెంట్ ప్రేమసింగ్, తదితరులున్నారు.



## అడవులతోనే మానవ మనుగడ : సీనియర్ సివిల్ జడ్జీ రాధిక



**మామడ, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

అడవులతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధిక అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో అటవీ, వన్యప్రాణుల సంరక్షణ చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడవులు స్వచ్ఛమైన గాలి, నీరు, ఆశ్రయం, ఆహారానికి మూలాధారాలు లభిస్తాయన్నారు. వీటిని రక్షించే బాధ్యత అందరిపై ఉందని, అటవీ సంపద భావితరాలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అడవులలోని వన్యప్రాణులకు హాని తల పెడితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. నల్దుర్తి గ్రామ సమీపంలోని తురకం చెరువు ఎకో టూరిజం స్థలాన్ని సందర్శించి వివిధ రకాల పక్షులను బైనాక్యులర్ ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి నాగిని భాను, ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు, రామకృష్ణారావు, డిఆర్ఓ నజీర్ ఖాన్, ఎఫ్ ఎస్ ఓ శ్రీనివాస్, అన్నపూర్ణ, జాఫర్, న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్ జాబితా సిద్ధం చేయాలి

## వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్ ప్రక్రియను అత్యంత ఖచ్చితంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా తయారీ ఎన్నికల వ్యవస్థకు కీలకమైన అంశమని, అందులో ఎలాంటి పొరపాట్లకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయిలో బాధ్యతాయుతంగా పని చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులకు ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాలను పకడ్బందీగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టామని, క్యాటగిరీ వారీగా మ్యాపింగ్ కూడా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఉన్నత పాఠశాలను

# సందర్శించిన జీఎంలు

**మందమర్రి, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

శనివారం మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాలను ఏరియా జీఎం రాధాకృష్ణ, సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ కొత్తగూడెం జిఎం వెంకటచారిలు సందర్శించారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేసి, టెన్త్ విద్యార్థుల ప్రగతి నివేదికలను పరిశీలించారు. వార్షిక పరీక్షల్లో మంచిమార్కులు సాధించడానికి విద్యార్థులకు సూచనలుచేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

## స్వయంసేవకుల పథసంచలన్

# విజయవంతం చేయాలి

**ముథోల్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా భైంసా పట్టణంలో నిర్వహించే స్వయంసేవకుల పథ సంచలన్ (రూట్ మార్చ్)ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పిలుపునిచ్చారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు కిసాన్‌గల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్, ఏపీ నగర్‌లోని రాంలీల మైదానం నుండి ఈ పథ సంచలన్ ప్రారంభమవుతుంది. సాయంత్రం 5 గంటలకు మార్కెట్ యార్డులో జరిగే సభలో హిందువులు, వ్యాపారవేత్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

## కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దీన్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని డీఎస్పీ వహీదుద్దీన్ హెచ్చరించారు. శనివారం ఈస్గాం మండలంలోని తుంగమడుగు గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు గ్రామంలో నిర్వహించిన సోదాల్లో 20 లీటర్ల గుడుంబాతో పాటు 30 కేజీల బెల్లం స్వాధీనం చేసుకోగా.. 3 వేల లీటర్ల బెల్లం పాకాన్ని ధ్వంసం చేశారు. గ్రామ ప్రజలు అసాంఘిక కార్యకలాపాలతో పాటు మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంతో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు లేక అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ కుమార్ స్వామి, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బాలికల సాధికారతకు తోడ్పాటు అందించాలి



**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

కౌమార బాలికల సాధికారతకు అందరూ తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. యువతుల్లో సంపూర్ణ ఆరోగ్య అవగాహన, సరైన పోషకాహారం, సురక్షిత వాతావరణం, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "స్నేహ" కార్యక్రమం ప్రధాన లక్ష్యం 15–18 సంవత్సరాల వయస్సు గల యువతులను శక్తివంతం చేయడమేనని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా యువతుల్లో సంపూర్ణ ఆరోగ్య అవగాహన, సరైన పోషకాహారం, సురక్షిత వాతావరణం, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన దిశగా దారి తీస్తుందని వివరించారు. అధికారులు గ్రామాల వారీగా 15–18 సంవత్సరాల యువతులను గుర్తించి స్వయంసహాయక బృందాలుగా ఏర్పాటు చేయాలని సూచించారు. యువతుల ఆర్థిక స్వావలంబన కోసం వీటిని బలోపేతం చేయాలన్నారు. సురక్షితత, భద్రత, పోషకాహారం, ఆర్థిక అవగాహన, మహిళా సాధికారత అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్నేహ గ్రూపులను గ్రామ, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమం, విద్య, వైద్యం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అలాగే, జిల్లా, మండల స్థాయిలో నిర్వహించే ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో యువతుల భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు, ఓపెన్ స్కూల్, ఉల్లాస్, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ గైడెన్స్ వంటి అంశాలపై వారికి మార్గదర్శకత్వం అందించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్ పాల్గొన్నారు.



## జిల్లాలో భూ రికార్డులను

# డిజిటలైజ్ చేయాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

జిల్లా సర్వేలో భూ రికార్డులను డిజిటలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి తహసిల్దార్లు, సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సర్వేలో భూ రికార్డులను డిజిటలైజ్ చేయాలని తెలిపారు. మండలాల వారీగా కాడాస్ట్రాల్ మ్యాప్‌లను నిర్వహించాలని, ప్రభుత్వం ఇచ్చిన నమూనా 1 నుంచి 6 వరకు సిద్ధం చేయాలని తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ మొదట ప్రభుత్వ భూమిని సర్వే చేస్తారని తెలిపారు. ఇనాం, అసైన్డ్, లావుని పట్టా ఇతర ప్రభుత్వ భూములను నిర్ధారించాలని, అటవీ భూములను సర్వే నుంచి మినహాయించాలని తెలిపారు. 6 మండలాల్లో పైలట్ సర్వే, 9 మండలాలలో 9 ప్రభుత్వ సర్వేయర్లు, ప్రతి మండలంలో లైసెన్స్ పొందిన సర్వేయర్ల 6 మంది సభ్యుల బృందం తమ పరిధిలోని గ్రామాలలో ఖచ్చితమైన సర్వే చేయాలని తెలిపారు. అనధికారిక నిర్మాణాలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని తెలిపారు. సర్వేకు అవసరమైన సామాగ్రి సమకూర్చడం జరుగుతుందని, ముందుగా గ్రామాలలో సర్వే పూర్తి చేసిన తర్వాత సెమి అర్బన్, అర్బన్ ప్రాంతాలలో నిర్వహించాలని తెలిపారు. అనంతరం తహసిల్దార్లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. 2002, 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బీలో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సీలో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డీలో 2002–2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. పొరపాట్లకు తావు లేకుండా, దశల వారీగా సమర్థవంతంగా ప్రక్రియ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ల్యాండ్ సర్వే అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# భార్యపై అనుమానంతో కత్తెరతో దాడి చేసిన భర్త

## పరారీలో నిందితుడు - కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**జన్నారం, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

భార్యపై అనుమానంతో భర్త బీడీ కత్తెరతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన మండలంలోని చింతగూడ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన కోట అనితకి జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి గ్రామానికి చెందిన సూర అశోక్‌తో నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఒక కుమారుడు ఉన్నాడు. రెండు సంవత్సరాలుగా చింతగూడ గ్రామంలోనే ఉంటుంది. కుమారుడికి 3 సంవత్సరాలు. అనుమానంతో శనివారం చింతగూడగ్రామానికి వచ్చి ఇంట్లో ఉన్న బీడీ కత్తెరతో భార్య మెడ భాగంలో తలపై పొడిచి తీవ్రంగా గాయపరిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనూష వెల్లడించారు.



# అంత్యక్రియలకూ తప్పని తిప్పలు

## ఎన్నేళ్లయినా పరిష్కారం కాని సమస్య
## పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

**జన్నారం, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఆ గ్రామంలో ఎవరైనా మృతిచెందితే... అంత్యక్రియల కోసం తిప్పలు తప్పడం లేదు.. గ్రామ ప్రజల కష్టాలు ఈ నాటివి కావు.. ఎన్నో ఏళ్లుగా ఇదే పరిస్థితి నెలకొన్నా వారి సమస్యలను పరిష్కరించిన నాథుడు లేదు. గ్రామ శివారులో శ్మశాన వాటిక ఉండడంతో వర్షాకాలంలో వారి కష్టాలు మరింత దయనీయంగా మారుతున్నాయి. గ్రామంలో మృతి చెందిన వారికి అంత్యక్రియలు నిర్వహించాలంటే పంట పొలాల వెంట నానా ఇబ్బందులు పడుతూ శవాన్ని ఎత్తుకుని వెళ్ళాల్సి ఉంటుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఏళ్ళతరబడి ఇదే సమస్యను ఎదుర్కొంటున్నామని, అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పట్టించుకునే వారు లేరని గ్రామస్థుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ ఏటా వర్షాకాలంలో ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే పంట పొలాలు దాటి శవసంస్కారాలు చేయాల్సి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రేండ్లగూడలో అంత్యక్రియలకు తిప్పలు తప్పడం లేదు. గ్రామానికి చెందిన చెట్పల్లి స్పందన, తన 11 నెలల కూతురు వేదశ్రీ శుక్రవారం బావిలో పడి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆ ఇద్దరు అంత్యక్రియలు శనివారం నిర్వహించారు. అయితే చివరి మజిలీకి వెళ్లడానికి దారి లేకపోవడంతో పంట పొలాల వెంటనానా ఇబ్బందులు పడుతూ ఇద్దరి మృతదేహాలను శ్మశాన వాటికకు తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.





### ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో
## నిర్మల్ జిల్లా కలెక్టర్‌కు సన్మానం

**నిర్మల్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఇటీవల జిల్లా కలెక్టర్ జాతీయస్థాయిలో నీతియోగ్ జల్ శక్తి విభాగంలో గుర్తింపు పొంది కేంద్ర మంత్రితో అవార్డు తీసుకున్న సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వారిని ఈ రోజు ఘనంగా సన్మానించారు. వారు జలశక్తి కార్యక్రమంతో పాటు బాలశక్తి అనే విద్యార్థుల కోసం నిర్మల్ జిల్లాలో కూడా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందు కు కేంద్ర మంత్రిత్వ శాఖ వారిని ప్రత్యేక గుర్తింపునిచ్చి వారికి గౌరవించింది. ఈ సందర్భంగా ఈ అంశాన్ని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వారిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య రాజేష్ నాయక్ జిల్లా నాయకులు తుంగూర వెంకట రాజ్యం, జాడి శ్రీనివాస్ శాంతపూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టు 6 గేట్లు ఎత్తివేత



**మంచిర్యాల, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఎల్లంపల్లి శ్రీపాద ప్రాజెక్టులో ఎగువ నుంచి వరద పెరిగింది. దీంతో అధికారులు ప్రాజెక్టు 6 గేట్లు ఎత్తివేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 148 మీటర్లకు ప్రస్తుతం అంతేమేర నీరు ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 20.1754 టీఎంసీలు కాగా ప్రస్తుతం 20.1754 టీఎంసీలకు చేరింది. ప్రాజెక్టులోకి 17222 క్యూసెక్కుల నీరు చేరగా దిగువకు విడుదల చేశారు.

### జర్నలిస్టులకు ఇందిరమ్మ
## ఇండ్లు కేటాయించాలి

**మందమర్రి, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడతలో ప్రాధాన్యత ఇవ్వాలని, మందమర్రి సోమగూడెంకు మధ్యలో ఉన్న టోల్ ప్లాజాలో స్థానిక విలేకరులకు రాకపోకలలో మినహాయింపు ఇవ్వాలని, అలాగే మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఐడిఓసిలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనాథ్, సతీష్, ఈసీ మెంబర్లు మడ్డి వేణుగోపాల్ గౌడ్, సందీప్, వీరస్వామి, సురేష్, సురేందర్, నరేష్, భాస్కర్, కిరణ్, రవీందర్ పాల్గొన్నారు.



## సోయా పంటను కొనుగోలు చేయాలని ఎమ్మార్వోకు వినతి



**ముథోల్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
సోయా పంటను వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. రాజు డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బైంసా డివిజన్ వ్యాప్తంగా లక్ష ఎకరాల కంటే పైన ఈ ఖరీఫ్ సీజన్ సోయా పంటను రైతాంగం పండించిందని, పండించే సమయంలో కురిసిన విపరీతమైన వర్షాలతో సోయా పంటకు తీవ్రమైన నష్టం జరిగి దిగుబడి కూడా విపరీతంగా తగ్గిందన్నారు. కష్టాలు పడి సోయాను మార్కెట్‌కు తీసుకొస్తే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేక ప్రైవేటు కొనుగోలు దారులు తీవ్రంగా దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.5328, రూపాయలు ఉండగా మార్కెట్‌లో ప్రైవేట్ కొనుగోలుదారులు రూ.4000 నుంచి రూ.4,500 చెల్లిస్తూ రైతులను దోచుకుంటున్నారని, క్వింటాల్‌కు వెయ్యి రూపాయలు రైతులు నష్టపోతున్నారని.. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరవాలని డిమాండ్ చేశారు. కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో నిన్నటి నుంచి కురుస్తున్న వర్షాలకు తడిసి నష్టపోయిన సోయా రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు దీనాజీ, అంబేద్కర్ సాయినాథ్, గంగారాం, లక్ష్మన్న, భోజన్న పాల్గొన్నారు.

## భారీ వర్షంతో పంటలకు నష్టం





**నార్నూర్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలంలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల పాటు ఉరుము, మెరుపులతో భారీ వర్షం కురిసింది. దీంతో మట్టిరోడ్లు చిత్తడిగా మారాయి. ద్విచక్ర వాహన రాకపోకలకు, పాదచారులకు ఇబ్బందిగా మారింది. ఉమ్మడి మండలంలోని మట్టిరోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. రైతులు వేసుకున్న సోయా బీన్, మక్క వంటి పంటలను పొలంలోని మైదాన ప్రాంతంలో ఆరబెట్టారు. శనివారం ఒక్కసారిగా మేఘాలు కమ్ముకుని వర్షం కురవడంతో రైతులు తమ పంటలను తడిసిపోకుండా కాపాడేందుకు అవస్థలు పడ్డారు. సోయాబీన్, పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి పంటలు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. వర్షాల కారణంగా పంటలకు తీవ్ర నష్టం కలిగిందని, చేసిన అప్పులు ఎలా తీర్చాలంటూ ఆందోళనకు గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతు భరోసా పథకాన్ని అందిస్తే యాసంగి పంటలకు ఆర్థికంగా ఉపయోగపడుతుందని డిమాండ్ చేస్తున్నారు.




### పత్తి విక్రయాలకు
## 'కపాస్ కిసాన్' యాప్ తప్పనిసరి

**కుభీర్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
రైతులు తాము పండించిన పత్తిని సీసీఐకు అమ్మాలంటే ప్రతి రైతు వ్యక్తిగతంగా ' కపాస్ కిసాన్ ' అనే మొబైల్ యాప్‌ను కలిగి ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి సారిక రావు తెలిపారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం ఏఈవోలకు యాప్‌పై పత్తి రైతులు వంద శాతం డౌన్‌లోడ్ చేసుకునే విధంగా ఆమె అవగాహన కల్పించారు. ఈ యాప్‌ను రైతులు తమ మొబైల్ ఫోన్‌లోని ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని మొబైల్ నెంబర్‌తో లాగిన్ అయ్యి స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. స్లాట్ బుక్ అయిన తేదీ నుంచి మాత్రమే మిల్లుకు పత్తిని తీసుకొని రావాలని సూచించారు. స్లాట్ బుక్ చేసుకోకుండా మిల్లుకు పత్తిని తీసుకొని వెళ్తే పత్తి కొనుగోలు చేసేందుకు అవకాశం ఉండబోదని హెచ్చరించారు. పత్తి సాగు చేసిన రైతులు తమ ఫోన్ నెంబర్లు యాక్టివేషన్‌లో లేకపోతే ఏఈఓలు అప్‌గ్రేడేషన్ చేసివ్వాలని సూచించారు.మండలంలోని ఏఈవోలు పత్తి రైతులకు అందుబాటులో ఉండి వారు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ విస్తీర్ణ అధికారులపై ఉందని పేర్కొన్నారు. ఏఈవోలు చరణ్ రాజ్, నారాయణతో పాటు ఆయా క్లస్టర్ల ఏఈవోలు పాల్గొన్నారు.

### కేసుల విచారణ దశలో
## పోలీసుల పాత్ర కీలకం

**నిర్మల్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
కేసుల విచారణ దశలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ కేసులు, సాక్ష్యాధారాల సమర్పణ, హాజరుశాతం వంటిఅం శాలపై సూచనలు ఇచ్చారు. ప్రతి ఆఫీసర్ కోర్టు హాజరులో న్యాయపరమైన ప్రామాణికత పాటించాలన్నారు.

# సదరం క్యాంపుల నిర్వహణకు చర్యలు

## వీడియోకాన్ఫరెన్సులో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో దివ్యాంగ పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులకు పెన్షన్ పునరుద్ధరణకు ప్రత్యేక సదరం క్యాంపులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ వీసీ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్, గ్రామీణాభివృద్ధి అధికారులు, డీపీఎంలు, ప్రభుత్వ ఆసుపత్రుల పర్యవేక్షకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ పెన్షన్ పెనరుద్ధరణలో భాగంగా దివ్యాంగ పెన్షన్ పొందుతున్న వారిని అంగవైకల్యం నిర్ధారణ పరీక్షల కొరకు ప్రత్యేక సదరం శిబిరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పరీక్షలకు వచ్చే దివ్యాంగులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదా యంలో వీసీ



హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు దివ్యాంగుల పెన్షన్ పునరుద్ధరణ కోసం ప్రత్యేక సదరం శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. జిల్లాలో 60 మంది దివ్యాంగ పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు పెన్షన్ పునరుద్ధరణకు జిల్లాలోని జైనూరు, కౌటాల మండలాల్లో ప్రత్యేక అంగవైకల్యం నిర్ధారణ పరీక్షల కొరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నిర్ధారణ పరీక్షలకు స్లాట్ బుకింగ్ కొరకు స్వయం సహాయక సంఘాల మహిళలు, వీఓఏలు, సీసీలు, ఏపీఎంలతో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న ప్రతి ఒక్కరూ సదరం శిబిరానికి హాజరయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సదరం శిబిరంలో దివ్యాంగు లతో పాటు వారికి సహాయకులుగా వచ్చే వారి కోసం సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డీపీఎం రామకృష్ణతో పాటుత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గూడెం దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు

**దండేపల్లి, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి మండలంలోని గూడెం గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవాలయంలో సత్యనారాయణ వ్రతాలు జరిగాయి. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం దేవాలయంలోని స్వామి వారికి వేద పండితులు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మండపంలో 143 జంటలు సత్యనారాయణ స్వామి వారి వ్రతాన్ని ఆచరించాయి.

## కల్వర్టును ఢీకొని వ్యక్తి మృతి

**ముథోల్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బాసర మండలంలోని అర్జియూకేటి సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన పుర్ఖాన్ (34) అనే వ్యక్తి గత కొన్నేళ్లుగా మహారాష్ట్రలోని బిలోలిలో నివసిస్తూ, టెక్స్‌టైల్స్ వ్యాపారం చేస్తున్నారు. శనివారం ఉదయం తన సోదరుడితో కలిసి నిజామాబాద్ జిల్లాలోని నవీపేట మండల కేంద్రంలో దుస్తుల విక్రయానికి ద్విచక్రవాహనంపై వెళ్లాడు. ఈ క్రమంలోనే అర్జియూకేటి సమీపంలో రహదారిపై ఉన్న కల్వర్టును అదుపుతప్పి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో పుర్ఖాన్ తీవ్రంగా, అతని సోదరుడు స్వల్పంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. పుర్ఖాన్ ఆసు పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు.

# ఉమ్మడి జిల్లాలో భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

నాగుల చవితి పూజలను జిల్లా వాసులు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పుట్టల్లో పాలు పోసి బియ్యం, నువ్వుల పిండి ముద్దలు, నూక, గుడ్లు, పండ్లు, వెండి చెవులు, కళ్లు, పడిగెలు సమర్పించి పుట్ట మట్టిని బంగారంగా భావించి తిలకధారణ చేసుకున్నారు. పట్టణంలోని మహాశక్తి, శివాలయం, అయ్యప్ప, ప్రసన్నాంజేయస్వామి ఆలయాల్లోని సుబ్రహ్మణ్య, నాగేంద్రస్వామి ఆలయాల్లో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పుట్టల్లో భక్తులు పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.



# రైతులు సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి



**కాసిపేట, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

రైతులు శాస్త్రసాంకేతిక రంగాలపై అవగాహ న పెంచుకుని వ్యవసాయం చేయాలని జిల్లా వ్యవసాయాధికారి సురేఖ అన్నారు. మండలంలోని సండ్రల్‌పాడ్‌లో బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతులపై క్షేత్ర దినోత్సవం కార్యక్రమానికి శనివారం హాజరై మాట్లాడారు. జిల్లా రైతులు వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు అధిక సాంద్రత పత్తి సాగు సాంకేతికతను అవలంభించాలని సూచించారు. దీని ద్వారా తేలికపాటి నేలల్లో పత్తి దిగుబడులు పెరిగి రైతులు ఆర్థికంగా లాభాలు పొందుతారన్నారు. కిసాన్ కపాస్ యాప్ గురించి అవగాహన కల్పించారు. ఈ యాప్ ద్వారా పత్తిని సులభతరంగా సీసీఐలో అమ్ముకోవచ్చన్నారు. రైతులందరు యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పత్తి అమ్మిన తర్వాత డబ్బులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమవుతాయని తెలిపారు. దీంతో దళారి వ్యవస్థ నిర్మూలించడం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి సాగు సాంకేతికత ద్వారా అధికదిగుబడులు పెరగడమే కాకుండా నేలసారాన్ని కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ నాగరాజు, ఆత్మచైర్మన్ రౌతు సత్తయ్య, బెల్లంపల్లి ఏడీఏ రాజనరేందర్, కాసిపేట ఏఈవో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళల భద్రతకు పోలీస్ యంత్రాంగం కట్టుబడి ఉంది

### ఫొటోలతో బ్లాక్ మెయిల్ చేసిన ఇద్దరు నిందితులు అరెస్టు

**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

మహిళలు, విద్యార్థుల భద్రతకు జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుబడి ఉందని మావల సీఐ కర్ర స్వామి పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని మహిళా విద్యార్థినిపై జరిగిన తీవ్రమైన స్టాకింగ్, బ్లాక్‌మెయిల్, క్రిమినల్ బెదిరింపు కేసులో ఇద్దరు నిందితులు షేక్ సల్మాన్, ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. సీఐ వివరాల మేరకు ఈ ఘటన పట్ల బాధితురాలి నుండి అక్టోబర్ 23న మావల పోలీసులకు ఫిర్యాదు అందింది. కేసునమోదు చేసి విచారణలో నిందితులు ఏ1, ఏ2 ఒకే బ్యాచ్‌లో చదివే వ్యక్తి ద్వారా పరిచయం చేసుకుని స్నేహం పేరుతో దగ్గరయ్యారు. గాంధీ పార్క్‌లో బర్త్‌డే పేరుతో బాధితురాలితో దగ్గరగా ఫోటోలు తీసుకున్నారు. బాధితురాలు సల్మాన్ ప్రేమ ప్రస్తావనను తిరస్కరించగానే ఆమెతో తీసుకున్న ఫోటోలను దుర్వినియోగం చేస్తానని చేయగా ఆమె స్నేహితురాలి అభ్యంతరకరమైన ఫోటోలు ఉన్నాయని కూడా అబద్ధంగా చెప్పాడు. ఫోన్ కాల్స్, మానసిక వేధింపులు కొనసాగించారు. అక్టోబర్ 20న టీచర్స్ కాలనీ, మావలలోని ఎం.ఎస్. బేకరీ వద్ద కలవాలని, లేకపోతే ఫోటోలను బహిరంగం చేస్తానని బెదిరించాడు.

**స్నేహం పేరుతో మోసం..**

మావల పోలీస్ సిబ్బందితో కలిసి అక్టోబర్ 25న పొలిటెక్నిక్ కాలేజీ, బాలాజీనగర్ సమీపంలో నిందితులను అరెస్ట్ చేశారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని ఒప్పుకున్నారు. వివిధ మహిళలకు స్నేహం పేరుతో దగ్గరై ఫోటోలు తీసుకుని వాటిని బెదిరింపులకు, వేధింపులకు ఉపయోగించేవారని అంగీకరించారు. నిందితుల వద్ద నుండి నేరానికి ఉపయోగించిన రెండు స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం. ఫోన్లలో బాధితురాలి ఆరోపణలను బలపరిచే డిజిటల్ సాక్ష్యాలు లభ్యం. నిందితులను గౌరవనీయ స్పెషల్ జూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (పిసిఆర్) కోర్టుకు హాజరుపరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఈ ఇద్దరు నిందితుల చేత స్టాకింగ్, బ్లాక్‌మెయిల్ లేదా వేధింపులకు గురైన ఇతర మహిళలు, విద్యార్థులు వెంటనే మావాల పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలి. బాధితుల వ్యక్తిగత గోప్యత పూర్తిగా రక్షించబడుతుంది. సమా జంలో ముఖ్యంగా మహిళలు, విద్యార్థుల భద్రతకు మ వాలా పోలీసులు కట్టుబడి ఉన్నారు. ఇలాంటి నేరాలలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు త్వరగా కోలుకోవాలని పాదయాత్ర

**లక్షెట్టిపేట, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం మెరుగుపడి, త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో పాల్గొనాలని ఆశిస్తూ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మల్లికార్జున్ శనివారం సూరారం గ్రామం నుండి దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేశారు. శనివారం కాలినడక వెళ్లి సత్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్షెటిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు కాలినడకన వెళుతున్న మల్లికార్జున్ ను ఘనంగా స్వాగతించి, పూలమాలలు వేసి ఆయన వెంట పాదయాత్ర చేశారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం మెరుగుపడి ప్రజాసేవ లోకి రావాలని కోరుతూ కాలి నడకన వెళుతున్న మల్లికార్జున్‌ను పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బియ్యాల తిరుపతి, మాజీ సర్పంచ్ బియ్యాల సుధాకర్, మాజీ వైఎస్ ఎంపీపీ పెండెం రాజు, మైనారిటీ సీనియర్ నాయకులు మహ్మద్ షేక్ అలీ, కాంగ్రెస్ నాయకులు లింగంపెల్లి తిరుపతి, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



# సోలార్ ప్లాంట్ల యూనిట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి



**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, గ్రైండింగ్ యూనిట్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, ఇందిరమ్మ ఇళ్లు తదితర అంశాల పురోగతిని చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక సహాయం, స్త్రీనిధి ప్రగతి, కౌమార సభ్యుల గుర్తింపు వంటి అంశాలపై వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి బజార్ యూనిట్లు, గ్రైండింగ్ యూనిట్ల స్థాపనకు ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాల వసూలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆర్థిక సహాయం వంటి అంశాలపై సమీక్షించిన కలెక్టర్, లబ్ధిదారులకు సహాయం అందించడంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. స్త్రీనిధి రుణాలను వంద శాతం రీపేమెంట్ చేయాలన్నారు. రుణాలను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, ఎల్‌డిఎం ఉత్పల్ కుమార్, ఏపీఎం, డిపిఎం లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి**



# పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు చర్యలు



**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

ఆవులు, గేదెలు, ఎడ్లలో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు పశుపోషకులు తప్పకుండా తమ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మావలలో శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పశువైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పశువులకు వ్యాధి నివారణకు టీకాలు వేశారు. 7వ విడత టీకాల శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. పశుసంవర్ధక శాఖ తరపున ఇచ్చే ఈ గాలికుంటు వ్యాధి నివారణ ముఖ్యంగా ఈ వ్యాధి వచ్చిన యెడల పశువులకు కాలీ డెక్కలకు పుండ్లు ఏర్పడడం నోటిలో పుండ్లు రావడం వలన ఏమి తినలేక నిరసించిపోతాయని తెలిపారు. పాడిపశువులు పాలు ఇవ్వకపోవడం, సూడి పశువులు అబార్షన్ కావడం వలన రైతులు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. కావున ప్రభుత్వం ఇచ్చే ఈ టీకాలను తప్పకుండా అన్ని పశువులకు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 14 వరకు కొనసాగుతుందన్నారు.

# ఈ నెల 27న ఎ4 మద్యం దుకాణాల కేటాయింపు

**జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధశాఖ అధికారి నందగోపాల్**



**మంచిర్యాల, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

నూతన మద్యం పాలసీ విధానం 2025-27లో భాగంగా ఈ నెల 27న ఉదయం 10 గంటలకు నస్పూర్ మండలం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ సమీపంలోని పివిఆర్ గార్డెన్స్‌లో ఎ4 మద్యం దుకాణాలకు కేటాయింపు జరుగుతుందని జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధశాఖ అధికారి నందగోపాల్ శనివారం తెలిపారు. గార్డెన్స్ లో ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. దరఖాస్తుదారులు సకాలంలో కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు. లక్కీ డ్రాపద్ధతిలో దుకాణాలు కేటాయించడం జరుగుతుందన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగిరం చేయండి





**నిర్మల్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పలువురు ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆయా మండలాలవారిగా ఆయా దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలన్నారు. అనుమతులు లభించిన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక, ఇతర ముడి పదార్థాల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దశలవారీగా నిర్మాణ పనులు సంబంధి ఖత అప్లికేషన్ లో పొందుపరుస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.




# 'కపాస్ కిసాన్' యాప్‌తో రైతులకు నష్టం

**రైతులకు భయపడే గుట్టు చప్పుడు కాకుండా పత్తి కొనుగోళ్లు ప్రారంభం**

**ఎంపీ, ఎమ్మెల్యేల తీరుపై జోగు రామన్న ధ్వజం**

**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

గతంలో ఎన్నడూ లేని విధంగా పత్తి కొనుగోళ్లను గుట్టుచప్పుడు కాకుండా ప్రారంభించడంలో ఆంతర్యం ఏమిటి, రైతులకు భయపడే కొనుగోళ్ళ ప్రక్రియను చేపట్టారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న ఆరోపించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పత్తి కొనుగోళ్లను ముహూర్తం సాకు చూపి ప్రారంభించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఏళ్ళుగా స్థానికంగా వస్తున్న పద్ధతిని విస్మరించడం సరికాదని, ఎంపీ, ఎమ్మెల్యేలు రైతులకు భయపడే కొనుగోళ్లను గుట్టుచప్పుడు కాకుండా ప్రారంభించారని మండిపడ్డారు. ఎమ్మెల్యేకు ఎన్నికలు ముఖ్యమా, రైతులు ముఖ్యమా అని ప్రశ్నించారు. గత బీఆం ఎస్ ప్రభుత్వ హయంలో వర్షంతో తడిసిన పంటలను సైతం పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేశామని గుర్తు చేసిన ఆయన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని మండలాల నుండే రైతులను పిలిపించి కొనుగోళ్లను ప్రారంభించడం సరికాదని, ఇప్పటికైనా 27 నుండి పూర్తిస్థాయిలో కొనుగోళ్ళు ప్రారంభం అవుతున్నాయో లేదో కలెక్టర్ స్పష్టత ఇవ్వాల్సిన అవసరముందన్నారు. కపాస్ కిసాన్ యాప్ ద్వార ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. యాప్ గురించి కనీస అవగాహన లేని రైతులు ఏ విధంగా వినియోగించుకుంటారన్నారు. ఇప్పటికీ యాప్ ఓపెన్ కావడం లేదని, ఈ విషయంలో రైతుల సందేహాలను తీర్చే బాధ్యత ఎవరిదని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు రైతులకు భయపడే పత్తి కొనుగోళ్ళు అంటేనే వెనకడుగు వేస్తున్నారని ధ్వజమెత్తారు. స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తేమ శాతం నిబంధనలను సడలించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో ఎంపీ, ఎమ్మెల్యే విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు. పత్తి కొనుగోళ్లలో రైతులకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# అర్హులైన దివ్యాంగులకు యూడిఐడి కార్డులు తప్పని సరి

**నిర్మల్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

అర్హులైన ప్రతి వికలాంగులకు యూడిఐడి కార్డులు అందించేలా చర్యలు తీసుకోవాలని సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె అన్ని జిల్లాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లతో యూడిఐడి కార్డుల మంజూరుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ఫ్ సీఈవో మాట్లాడుతూ, వికలాంగుల ధృవీకరణ కోసం చేపట్టే శిబిరాలను పకడ్బందీగా నిర్వహించాల్సిందిగా సూచించారు. శిబిరాలు నిర్వహించే ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు, వికలాంగులకు తగిన సౌకర్యాల ఏర్పాటుకు జిల్లా వారీగా రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులను సమర్థంగా వినియోగించి వికలాంగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అర్హులైన ప్రతి వికలాంగునికి ధ్రువీకరణ పత్రం అందేలా చర్యలు తీసుకోవాలని, దీని ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వారికి సులభంగా అందుతాయని వివరించారు. జిల్లాల వారీగా జరుగుతున్న శిబిరాల వివరాలు, హాజరైన వికలాంగుల సంఖ్య తదితర అంశాలపై అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు శిబిరాలను స్వయంగా పర్యవేక్షించాలని, స్లాట్ బుక్ చేసుకున్న ప్రతి వికలాంగునికి శిబిర వివరాలు ముందస్తుగా తెలియజేయాలని ఆదేశించారు. ఇందుకోసం స్వయం సహాయక సంఘాల సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో వికలాంగుల ధ్రువీకరణ శిబిరాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలకు సుమారు 12 శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు



960 యూడిఐడి కార్డులు అర్హులకు అందజేసినట్లు తెలిపారు. దశలవారీగా అర్హులైన ప్రతి వికలాంగునికి కార్డులు అందించే చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. వికలాంగులందరూ శిబిరాలకు హాజరయ్యేలా గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రామీణాభివృద్ధి సంస్థ, సంక్షేమ శాఖ, వైద్య శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయంగా రుక్మిణీ వసంత్!

అదృష్టం అనేది ఎప్పుడు ఎవరి తలుపు ఎలా తడుతుందో చెప్పడం అసాధ్యం. అందుకే ఆ అదృష్టం పట్టినప్పుడే సద్వినియోగం చేసుకోవాలని పెద్దలు కూడా చెబుతూ ఉంటారు. ఈ క్రమంలోనే తన అద్భుతమైన నటనతో ఏకంగా వరుసగా పాన్ ఇండియా చిత్రాలలో అవకాశాలు అందుకుంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది రుక్మిణీ వసంత్. 2024లో 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అనే చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె.. ఇటీవల రిషబ్ శెట్టి దర్శకత్వంలో వచ్చిన 'కాంతార' సీక్వెల్ 'కాంతార చాప్టర్ 1' లో హీరోయిన్ గా అవకాశం అందుకొని భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా తన అందంతోనే కాదు నటనతో అందరినీ అబ్బురపరిచిన ఈమె.. కొన్ని కొన్ని సన్నివేశాలలో హీరో రిషబ్ శెట్టి కంటే కూడా అద్భుతంగా నటించి అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమా ఇచ్చిన క్రేజ్ తో ఈమె లెవెల్ భారీగా పెరిగిపోయింది అనడంలో సందేహం లేదు. ఇందులో సాంప్రదాయంగా మహారాణి కనకావతీ పాత్రలో అద్భుతంగా ఒదిగిపోయింది. అయితే అలాంటి ఈమె తాజాగా సోషల్ మీడియాలో యాక్టివ్ అయిపోయిందని చెప్పవచ్చు. అందులో భాగంగానే ఇంస్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలు షేర్ చేయగా అందులో అందరి దృష్టిని ఆకర్షించింది అని చెప్పవచ్చు. అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా పూజా కన్నన్ డిజైన్ చేసిన పర్పుల్ కలర్ లెహంగా ధరించి తన అందాలతో మరొకసారి మెస్మరైజ్ చేసింది. దీనికి కాంబినేషన్లో కలంకారీ తో డిజైన్ చేసిన పైటతో తన మేకోవర్ను ఫుల్ ఫిల్ చేసింది. పగడాలు పొదిగిన సింపుల్ జువెలరీ తో తన అందాన్ని మరింత రెట్టింపు చేసిందని చెప్పవచ్చు. మొత్తానికైతే పర్పుల్ కలర్ లెహంగాలో చాలా సాంప్రదాయంగా కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది రుక్మిణీ వసంత్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. రుక్మిణీ వసంత్ సినిమాల విషయానికి వస్తే.. రక్షిత్ శెట్టి హీరోగా హేమంత్ రావు దర్శకత్వంలో వచ్చిన 'సప్త సాగరాలు దాటి' అనే చిత్రంతో లైమ్ లైట్ లోకి వచ్చింది ఈ ముద్దుగుమ్మ. ఇకపోతే తమిళంలో ఎస్ అనే చిత్రంలో నటించిన ఈమె.. ఆ తర్వాత ఏ. ఆర్.మురగదాస్ దర్శకత్వంలో శివ కార్తికేయన్ హీరోగా నటించిన మదరాసి సినిమాలో హీరోయిన్గా నటించింది. ఈ సినిమా ఈ ఏడాది సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ అనుకున్నంత స్థాయిలో సక్సెస్ కాలేదు. ప్రస్తుతం మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ లో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా చేస్తున్న డ్రాగన్ సినిమాలో హీరోయిన్గా అవకాశం అందుకుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. 1994 డిసెంబర్ 10న కర్ణాటకలోని బెంగళూరులో కన్నడ మాట్లాడే కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి కల్నల్ వసంత్ వేణుగోపాల్. భారతదేశ అత్యున్నత శాంతి కాల సైనిక అలంకరణ అయిన అశోక చక్ర కర్ణాటక రాష్ట్రం నుండి పొందిన మొదటి వ్యక్తిగా పేరు దక్కించుకున్నారు.






## ఏమైంది శర్వా ఇలా అయిపోయావ్..?

సినీ ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకోవాలంటే టాలెంట్ తో పాటు లుక్స్ కూడా చాలా ముఖ్యం. హీరో కానీ, హీరోయిన్ కానీ, మంచి లుక్ ఉంటేనే ప్రేక్షకులను ఆకట్టుకోవడం సులభం అవుతోంది. అందుకే చాలా మంది నటులు తమ పాత్రలకు తగ్గట్టుగా లుక్స్ మార్చుకుంటూ ఉంటారు. ఇటీవల మహేష్ బాబు, నాని, ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోలు తమ కొత్త సినిమాల కోసం పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించారు. ఇప్పుడు ఆ జాబితాలోకి శర్వానంద్ కూడా చేరాడు. శర్వానంద్ ప్రస్తుతం 'బైకర్' అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాకు అభిలాష్ రెడ్డి దర్శకుడు, యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాణం జరుగుతోంది. 2025 దీపావళి సందర్భంగా రిలీజ్ చేసిన 'బైకర్' ఫస్ట్ లుక్ అందరినీ ఆశ్చర్యపరిచింది. బైక్ రేస్ ట్రాక్‌పై స్పోర్ట్స్ బైక్‌పై దూసుకెళ్తున్న స్టైలిష్ లుక్‌లో శర్వా కనిపించాడు. ఆయన బాడీ లాంగ్వేజ్, అటిట్యూడ్ చూస్తే పూర్తిగా కొత్తగా అనిపించాడు. ఇదిలా ఉండగా, శర్వానంద్ ఈరోజు తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన షర్ట్‌లెస్ ఫోటోలు సోషల్ మీడియాలో సంచలనం సృష్టించాయి. ఫోటోల్లో ఆయన పూర్తిగా సన్నగా, బక్కచిక్కి కనిపిస్తున్నారు. ముఖం కూడా చాలా చేంజ్ అయిపోయింది. ఇంతకు ముందు ఎప్పుడూ కనిపించని రీతిలో ఫిట్‌గా, కట్‌గా ఉన్న శర్వా లుక్ చూసి అభిమానులు షాక్ అయ్యారు. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు - "అయ్యో.. ఇది నిజంగా శర్వానందేనా?", "ఇంత ట్రాన్స్‌ఫర్మేషన్ ఎలా సాధ్యమయ్యింది?", "బైకర్ కోసం ఇంత కష్టపడ్డాడా?" అంటూ ఆశ్చర్యపోతున్నారు. శర్వానంద్ ఎప్పుడూ తన పాత్రల కోసం కొత్తగా ప్రయత్నించే నటుడిగా పేరుపొందాడు. గతంలో కూడా 'రణరంగం', 'మహాసముద్రం' వంటి సినిమాల్లో ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో ఆకట్టుకున్నాడు. కానీ ఈసారి మాత్రం లుక్ పూర్తిగా షాకింగ్‌గా ఉంది. 'బైకర్' సినిమా యాక్షన్, స్పోర్ట్స్, డ్రామా అంశాలతో తెరకెక్కుతున్నట్లు సమాచారం. శర్వా ఇందులో ప్రొఫెషనల్ రేసర్‌గా నటిస్తున్నాడని టాక్. అందుకే పాత్రకు తగ్గట్టుగా బాడీని సన్నగా మార్చుకున్నాడు. మొత్తం మీద, శర్వానంద్ కొత్త లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తన డెడికేషన్, ఫిజికల్ చేంజ్ తో మరోసారి తన కెరీర్‌పై ఉన్న ప్యాషన్‌ను చూపించాడు. 'బైకర్'తో శర్వా మళ్లీ పెద్ద హిట్ కొట్టాలని అభిమానులు ఆశిస్తున్నారు.



# ప్రియాంక వారియర్ అదరగొట్టేసింది

ప్రియా ప్రకాష్ వారియర్.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. గత కొన్ని సంవత్సరాల క్రితం జాతీయస్థాయిలో సంచలనంగా మారింది ఈ ముద్దుగుమ్మ. ఒక్క కన్ను గీటుతో అబ్బాయిల మనసులను దోచుకుంది. అడపాదడపా సినిమాలలో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ఈమె.. మరొకసారి వార్తల్లో నిలిచింది అని చెప్పవచ్చు. తాజాగా తనలో దాగి ఉన్న మరో టాలెంట్ ని బయటపెట్టి అందరినీ ఆకర్షించింది. అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా ప్రదీప్ రంగనాథన్, మమిత బైజు జంటగా నటించిన చిత్రం డ్యూడ్. ఈ సినిమాల్లో భారీ హిట్ గా నిలిచిన #ఊరం బ్లడ్ అనే కవర్ పాటను చాలా క్యాజువల్ గా పాడి అందరి దృష్టిని ఆకట్టుకుంది. ముఖ్యంగా మనోహరమైన స్వరంతో పాట పాడి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇందులో సింపుల్ లుక్ లో కనిపిస్తూనే తన మధురమైన గాత్రంతో అందరి దృష్టిని ఆకట్టుకుంది.. ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో.. మైత్రి మూవీ మేకర్స్ కూడా ఈమె వీడియోని తిరిగి షేర్ చేస్తూ.. "ది చార్ట్ బస్టర్ ఊరం బ్లడ్ ఫ్రమ్ డ్యూడ్ ఇన్ వాయిస్ ఆఫ్ ప్రియా వారియర్" అంటూ లవ్ ఎమోజిని కూడా షేర్ చేశారు. మొత్తానికైతే "టైం లెస్ బ్యూటీ" అంటూ అభిమానుల చేత ప్రశంసలు పొందుతోంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ప్రియాలో ఈ టాలెంట్ కూడా ఉందా అంటూ కామెంట్లు చేస్తున్నారు. ప్రియా ప్రకాష్ వారియర్ విషయానికి వస్తే.. ఒరు ఆధార్ లవ్ అనే చిత్రం ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైన ఈ ముద్దుగుమ్మ.. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇకపోతే ఈ సినిమా తర్వాత పోలీస్ కేసు కూడా ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలోని ఒక పాటలోని అంశాలు ముస్లిం మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయి అంటూ ఫిర్యాదు చేశారు. దీంతో ఆ చిత్ర దర్శకుడిపై కూడా హైదరాబాదులో కేసు నమోదు అయింది. వివిధ రాష్ట్రాలలో కూడా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో తనదైన స్టైల్ లో ఈ పాటపై వివరణ ఇచ్చినా.. ఇబ్బందులు ఎదుర్కోక తప్పలేదు. ముఖ్యంగా 1978 నాటి ఒక పాత జానపద గీతం నుంచే ఈ పాటను తీసుకున్నామని అందులో భావాలను అర్థం చేసుకోకుండా.. లోతుల్లోకి వెళ్ళకుండా.. వక్రీకరించి ఎవరో ఫిర్యాదు చేశారని ఆమె తెలిపింది. అంతేకాదు తనపై తెలంగాణలో నమోదైన కేసును కొట్టివేయాలి అని సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించింది. పైగా మహారాష్ట్రతో పాటూ తదితర రాష్ట్రాల్లో కూడా అందిన ఫిర్యాదులకు సంబంధించి తనపై ఎలాంటి క్రిమినల్ చర్యలు చేపట్టకుండా ఆదేశాలు ఇవ్వాలని కూడా సుప్రీంకోర్టును కోరింది. అలా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఈమె.. ఆ తర్వాత చెక్, ఇష్క్, బ్రో వంటి తెలుగు చిత్రాలలో కూడా నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం కన్నడతో పాటు రెండు హిందీ చిత్రాలలో కూడా నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ.




# యువత భవితపై రమ్మీ కల్చర్

అత్యాధునిక టెక్నాలజీతో వస్తున్న సెల్‌ఫోన్ రక్కసి నుంచి యువతను ఆ భగవంతుడే కాపాడాలి... ఏ కీకారణ్యంలో కూర్చున్నా... ఏ ఎడారిలో నిలుచున్నా... సిగ్నల్ ఉంటే చాలు.. ఎటువంటి సైట్‌నైనా చూసే అవకాశం అత్యాధునిక టెక్నాలజీతో అందుబాటులోకి వచ్చింది... ఎలాంటి నేరాలకైనా వీటి ద్వారా పాల్పడవచ్చు.. చివరకు ఉగ్రవాదులు సైతం బాంబుల్లా ఉపయోగిస్తున్నారు. సెల్‌ఫోన్‌లను... అందుబాటులో ఉన్న అత్యాధునిక టెక్నాలజీ ఎంత ఉపయోగపడుతుందో అంతే అనర్థాలకు దారితీస్తోంది.. ప్రస్తుతం గరీబోడు సైతం ఉపయోగించే విధంగా తక్కువ ధరలకు 4జీ, 5జీ స్మార్ట్ ఫోన్‌లు లభ్యమవుతుండటంతో టీనేజీ కుర్రాళ్లకు సైతం సెల్‌ఫోన్‌లు అందుబాటులోకి వచ్చాయి... తాజాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రమ్మీ కల్చర్, ఆన్‌లైన్ గేవమ్‌లు యువత భవితపై పెను ప్రభావం చూపుతుంది. నిషిద్ధ రమ్మీ కల్చర్‌తో టీనేజీ కుర్రాళ్లు బానిస లుగా మారుతున్నారు. అందుబాట్నులో ఉన్న సాంకేతికను ఉపయోగించుకొని రాష్ట్రంలో నిషేధించ బడిన రమ్మీ కల్చ ర్‌తో పాటు ఆన్‌లైన్ గేమ్‌లలో పెట్టుబడిప్రతినిత్యం యువత లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. యువత భవితపై పెనుప్రభావం చూపుతున్న నిషిద్ధ రమ్మీకల్చర్‌కు అలవాటుపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో గత కొన్నేళ్ల క్రితం ఆన్‌లైన్ రమ్మీ కల్చర్‌ను నిషేధించారు.. చేతులో లేటెస్ట్ సెల్ ఫోన్ ఉంటే చాలు.. ప్లేస్టోర్ ద్వారా ఫేక్ జీపీఎస్ యాప్‌ను ఇన్‌స్టాట్ చేసుకొని ఇతర రాష్ట్రాల్లో లొకేషన్ సెలక్ట్ చేసుకుంటున్నారు. అనంతరం రమ్మీ కల్చర్ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు.. యువత.. ఒక ఫోన్ నెంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకొని బ్యాంక్ అకౌంట్ నుంచి రమ్మీ కల్చర్ యాప్‌కు నగదు బదిలీ చేసుకుంటున్నారు.. డెబిట్, క్రెడిట్ కార్డు, పేటీయమ్‌లతో పాటు ఆన్‌లైన్ బ్యాం కింగ్ సర్వీసులతో 100 రూ.ల నుంచి లక్ష రూపాయలు రమ్మీ కల్చర్ యాప్‌కు నగదు బదిలీ చేసుకుంటున్నారు.. రమ్మీ కల్చర్ యాప్‌లో పాయింట్ రమ్మీ, 101 పూల్ రమ్మీ, డీల్ రమ్మీ, 201 పూల్ రమ్మీ లాంటి క్రీడలను ఆరుగురు వ్యక్తులు కలిసి ఆడుతున్నారు. ఆదిలాబాద్‌తో పాటు నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీంఆసిఫాబాద్ జిల్లాలోని పట్టణాలతో పాటు పల్లెలకు సైతం రమ్మీ కల్చర్ పాకిపోయింది.. ఇటీ వల మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో ఓ యువకుడు ఆన్‌లైన్ గేమ్‌కు అలవాటు పడి రూ.15 లక్షల వరకు అప్పులు చేశాడు. అప్పులు తీర్చే దారి లేక మనస్థాపంతో బలవన్మరణానికి పాల్పడ్డాడు. అదే విధంగా ముథోల్ నియోజకవర్గం భైంసా పట్టణానికి చెందిన ఓ యువకుడు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు.. ఇదే క్రమంలో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న ఆత్యశతో కొంత మంది స్నేహితులతో కలిసి ఆన్‌లైన్ గేమ్‌లో లక్షలాది రూపాయాలు పెట్టాడు. చివరకు డబ్బంతా పోగొట్టుకొని ఆత్మహత్యకు పాల్పడి.. కన్నవారికి పుట్టేడు శోకం మిగిల్చాడు. ఇప్పటికే వేలాది మంది యువకులు లక్షలాది రూపాయలు రమ్మీ కల్చర్ ద్వారా పోగొట్టుకుంటున్నట్లు సమాచారం. రమ్మీ కల్చర్‌కు బానిసై టీనేజీ కుర్రాళ్లు అప్పులు చేసి మరీ నిషిద్ధ రమ్మీ కల్చరను ప్రతీ నిత్యం ఆడటం అలవాటుగా మారిపోయింది. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో ఫేక్ జీపీఎస్‌ను సెలెక్ట్ చేసుకొని బెంగుళూరు, వైజాగ్, చెన్నై లాంటి ముఖ్య నగరాల లొకేషన్‌లు ఏర్పాటు చేసుకొని క్రీడను ఆడుతున్నారు. క్లబ్‌లపై ఉక్కుపాదంమోపి జూదం నడవకుండా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్న వారిలో మార్పు రావడం లేదు. రమ్మీ కల్చర్‌పై దృష్టి సారించక పోతే యువత పెడదారిన పడే అవకాశాలు ఉన్నాయి. వాహనాల తనిఖీ చేస్తున్న మాదిరిగానే పోలీసులు రమ్మీ ఆడుతున్న యువతపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఇదిలా ఉండగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కాసిపేట గ్రామంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. సముద్రాల మొండయ్య(60) పాల వ్యాపారం చేసేవాడు. భార్య శ్రీదేవి(50) ఇంటి వద్ద చిన్న కొట్టు నడిపిస్తుండేది. కొడుకు శివప్రసాద్(35) మొదట్లో చిరు వ్యాపారం చేస్తూ కాలం గడిపేవాడు. మొండయ్య- శ్రీదేవి దంపతులకు శివప్రసాద్‌తో పాటు మానసిక వైకల్యం గల కూతురు చైతన్య(30) ఉంది. శివప్రసాద్ కొంత కాలంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడ్డాడు. బెట్టింగ్ కోసం బంధువులు, గ్రామస్తుల వద్ద అప్పులు చేశాడు. ఇలా సుమారు రూ.50లక్షల వరకు అప్పులు చేసినట్టు తెలుస్తోంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బంతా పోగొట్టుకోవడం, అప్పులు ఇచ్చిన వారు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో కుటుంబ సభ్యులు మానసికంగా కుంగిపోయారు. ఈ క్రమంలో మంగళవారం కుటుంబంలోని నలుగురు పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆన్‌లైన్ బెట్టంగ్ వ్యసనం మొత్తం కుంటుం ప్రాణాలు తీసింది.

## పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ

**ఆసిఫాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజక వర్గాల్లో భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్‌కుమార్, ఇతర అధికారులతో కలిసి శనివారంవీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ఎన్నికల అధికారులు, ఈఆరోలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజక వర్గాల వారీగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి నాలుగు కేటగిరీలుగా విభవించామని తెలిపారు. ఇందులో కేటగిరిలో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు కేటగిరి బిలో చేర్చామని అన్నారు. 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు కేటగిరి సీలో ఉంటారని అన్నారు. 1987 నుంచి 2002 మధ్యలో జన్మించిన 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరి డిలో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించామని తెలిపారు. అన్ని కేటగిరిలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 3.33 కోట్ల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయడిన కేటగిరి ఏ జాబితాను బీఎల్‌ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని అన్నారు. తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్‌లో నమోదు చేయడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డిలలోని ఓటర్లను కేటగిరి ఏకు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఏఈఆర్‌ఓల ఆధ్వర్యంలో బీఎల్‌ఓ సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలు బీఎల్‌ఓ యాప్ ద్వారా ప్రక్రియ నిర్వహించేలా చూడాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీసీ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్ దోత్రే కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజక వర్గాలలో భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు.




## కార్యకర్తల కుటుంబాలకు ఎమ్మెల్యే భరోసా

**కడెం, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**




కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా మని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు అన్నారు. కడెం మండలంలోని ధర్మాజిపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రొడ్డ చందు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన కార్యకర్త గాజుల నరేష్ గుండె పోటుతో చనిపోయారు. దీంతో ఎమ్మెల్యే శనివారం వారి కుటుంబాలను పరామర్శించారు.

## యువత రక్తదానం చేయాలి

**జన్నారం, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

రక్త దానం చేసేందుకు యువత ముందుకు రావాలని ఎస్సై అనూష అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరంలో ఏబీవీపీ నాయకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారికి ఆమె సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పందిరి మనీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడిని విధుల నుంచి తొలగించాలి

**ముథోల్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

బాసరలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు మహమ్మద్ మూర్తుజ అలీని విధుల నుంచి తొలగించాలని టీజీవీపీ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ శనివారం డిమాండ్ చేశారు. విద్యార్థినులతో సదరు ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలన్నారు. పాఠశాల హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయుడిని శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.



## అవకాశాలను అందిపుచ్చుకోవాలి

### జాబ్‌మేళాతో ఉద్యోగ అవకాశాలు

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

సింగరేణి సీఎండీ బలరాం నాయక్ సహకారంతో ఈ నెల 26న బెల్లంపల్లిలో నిర్వహిస్తున్న మెగాజాబ్ మేళాను నిరుద్యోగ అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కోరారు. శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం ఉదయం వరకు 5,067 మంది క్యూఆర్ కోడ్ ద్వారా జాబ్ మేళా కోసం తమ వివరాలను నమోదు చేసుకోవడం అభినందనీయమన్నారు. మందమర్రి సింగరేణి జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ 70 రకాల ఫార్మా, ఐటీ, బ్యాంకింగ్ కంపెనీలు ఈ మేళాలో పాల్గొననున్నట్లు తెలిపారు. సింగరేణి సిఎస్ఆర్ నిధుల కింద ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఐదు వేల మందికి పైగా క్యూఆర్ కోడ్ ద్వారా వివరాలు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. జాబ్ మేళాలో సుమారుగా 8 వేల మంది వరకు నిరుద్యోగ అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. హాజరయ్యే నిరుద్యోగులతో పాటు నిర్వాహకులకు భోజన వసతి, త్రాగునీటి సదుపాయం కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఏడవ తరగతి నుండి పీజీ వరకు అర్హులైన నిరుద్యోగులు అందరికీ ఉద్యోగ అవకాశాలను కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఉద్దేశంతో సింగరేణి సంస్థ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. అభ్యర్థుల క్వాలిఫికేషన్ ప్రకారం ఇంటర్వ్యూలలో అర్హత సాధించిన వారికి వెంటనే నియామక ఉత్తర్వులు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ఏసీపి ఏ రవి కుమార్, మందమర్రి ఏరియా ఎస్ ఓ టు జిఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, సెక్యూరిటీ ఆఫీసర్ రవీందర్, నోబెల్ ఎంపవర్మెంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ గోగర్ల శోభన్ బాబు, సొసైటీ సమన్వయకర్త తాళ్లపల్లి అశోక్, బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, సీనియర్ నాయకులు మునిమంద రమేష్, నాయకులు దావ రమేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

**ఏర్పాట్లు పూర్తి...**

బెల్లంపల్లి ఏఎంసి నెంబర్ 2 గ్రౌండ్‌లో జాబ్ మేళా కోసం సింగరేణి యాజమాన్యం, ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. సింగరేణి ఈ ప్రాంతంలో మొట్టమొదటిసారి ఇంత పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించి విజయవంతం చేసేందుకు కృషి చేయడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. నియోజకవర్గంలోని పలు మండలాల నుండి దాదాపు పదివేల వరకు నిరుద్యోగ అభ్యర్థులు ఉద్యోగాల కోసం పోటీపడేందుకు పాల్గొని అవకాశాలున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని ఏఎంసి నెంబర్ 2 గ్రౌండ్‌లో సింగరేణి యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. దరఖాస్తులు సమర్పించేందుకు ప్రత్యేకమైన స్టాళ్లను ఏర్పాటు చేస్తుంది. ఎండ వేడిమిని దృష్టిలో పెట్టుకొని అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా టెంట్లు ఏర్పాటు చేసింది. జాబ్ మేళా కోసం చేపడుతున్న ఏర్పాట్లను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం బెల్లంపల్లి ఏఎంసి నెంబర్ 2 గ్రౌండ్‌లో సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి సింగరేణి ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ (డైరెక్టర్) వెంకటేశ్వర్లు ప్రత్యేక అతిథిగా హాజరుకాను న్నారు. అదేవిధంగా నోబెల్ ఎంపవర్మెంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ కుమార్‌లు హాజరై మెగా జాబ్ మేళాకు దిశా నిర్దేశం చేయనున్నారు.

# సింగరేణిని రక్షించుకుందాం

**కోల్‌బెల్ట్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**



సింగరేణిని రక్షించుకోవడా నికి ఐక్య పోరాటాలు నిర్మిద్దామని పలు కార్మిక సంఘాల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సింగరేణి విప్లవ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాంతోపాటు పలు వురు నాయకులు మాట్లాడారు. సింగరేణి బొగ్గు బ్లాకులను అమ్మకాలకు పెట్టడం, కొత్త గనులు రాకుండ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని అభిప్రాయపడ్డారు. వేల కోట్ల లాభాలతో నడుస్తున్న సింగ రేణిలో కొత్త బావులు, ఉద్యోగాల కల్పనకు అడ్డేమిటని కోదండరాం అన్నారు. సింగరేణిని రక్షించుకోవడంతోపాటు కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు అమలు చేసేందుకు కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కోల్‌బెల్ట్ ప్రాంత శాసనసభ్యులు సింగరేణిని రక్షించుకునేందుకు క్రియాశీలంగా ముందుకు రావాలని డిమాండ్ చేశారు. వేల కోట్ల రూపాయల లాభాలను యాజమాన్యం ఏం చేస్తున్నదని ప్రశ్నించారు. గోదావరి తీర ప్రాంతంలో అపారమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, వాటిని వెలికి తీసేం దుకు రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం పూనుకోవాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ కార్మికుల కుటుంబాలను, గోదావరిఖని ప్రాంతంలో ఉన్న ప్రజలను, పల్లెలను కాపాడాలన్నారు. సింగరేణి బచావో ఉద్యమంలో ప్రజలందరూ పాల్గొనాలని, కార్మిక సంఘాలు రాజకీయాలకు అతీతంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. శ్రీనివాస్, మాదాసు రామమూర్తి, కామెర గట్టయ్య, రత్నాకర్‌రావు, రాజమౌళి, కే విశ్వనాథ్, మాట్లాడారు.

## టీడబ్ల్యూజేఎఫ్‌తో వారికి సంబంధం లేదు

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య



**మంచిర్యాల, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లాలో కొంతమంది విలేకరులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) పేరిట కార్యక్రమాలు చేస్తూ ప్రజలను, అధికారులను, నాయకులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారిని నమ్మవద్దని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య శనివారం ప్రకటించారు. గతంలో రెండు పర్యాయాలు ఫెడరేషన్ అధ్యక్షునిగా పనిచేసిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సంఘాన్ని మాత్రమే ఫెడరేషన్ సంఘంగా గుర్తించాలని ఆయన కోరారు. కొందరు వ్యక్తులు సంఘం పేరుతో, సంఘానికి సంబంధం లేకుండా కార్యక్రమాలు చేస్తు అందరిని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంపై జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారికి లేఖను పంపుతామని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే 94900 99108లో సంప్రదించవచ్చన్నారు.

## రాష్ట్ర కమిటీలో జిల్లా నుండి ఇద్దరికి చోటు

### రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బొజ్జన్న ఏకగ్రీవం - రాష్ట్ర కమిటీ సభ్యునిగా రొడ్డ ఇంద్రజ



**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర 5వ మహాసభల్లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కమిటీకి ఎన్నికయ్యారు. గత నెల అక్టోబర్ 24,25 తేదీలలో మహబూబాబాద్ లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర 5వ మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభల్లో ఆదిలాబాద్ జిల్లా నుండి తొమ్మిది మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ మహాసభల్లో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి బొజ్జ ఆశన్న రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు రొడ్డ ఇంద్రజ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొజ్జ ఆశన్న మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పైన జిల్లాలో అనేకమంది కార్మికులు మల్టీపర్పస్ విధానం వల్ల విద్యుత్ షాక్ వల్ల మంది మరణించారన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నంబర్ 51 సవరించాలని రాష్ట్ర మహాసభల్లో తీర్మానం చేశారు. యూ తీర్మానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనక్కి తీసుకునే అంతవరకు జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులు పోరాటం చేస్తారని డిమాండ్ చేశారు ఈ మధ్యకాలంలో గ్రామపంచాయతీ కార్మికులు అనేక కారణాలు వల్ల మరణించారని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సుమారుగా జిల్లాలో 70 మంది కార్మికులు ఆన్లైన్ పేరు నమోదు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆన్‌లైన్ కానీ పక్షంలో వారికి వచ్చేటువంటి వేతనాలు 6 నుండి 7 నెలల వేతనాలు ఇప్పటివరకు వారి ఖాతాల్లో జమ చేయడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు ఆన్లైన్ సమస్య వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ విధానాన్ని డిపిఓ కు ఆన్లైన్ అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర మహాసభల్లో జిల్లా ప్రతినిధులు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి సుంచు రవి ఉపాధ్యక్షులు రామక్క, వర్ణ, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా నాయకులు గంగన్న, లక్ష్మన్న హాజరయ్యారు.



## ప్రభుత్వ మందులనే వాడాలి

**నేరడిగొండ, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా కల్పిస్తున్న మందులనే వాడుకోవాలని వైద్యాధికారి చరిత్ అన్నారు. శనివారం నేరడిగొండ మండలం కుంటాల(బి) గ్రామంలో 'పీఎం జన్మన్' వైద్య శిభిరాన్ని నిర్వహించారు. గ్రామస్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. అత్యవసరాలకు 108ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయి కిరణ్, ఉమా, సుమతి తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**మంచిర్యాల, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శనివారం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను తహశీల్దార్ రఫతుల్లా చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకానికి దరఖాస్తు చేసుకున్న అర్హులైన 38 మంది లబ్ధిదారులకు రూ. 38,04,408 విలువైన చెక్కులను ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు అందజేశామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి ఆటంకం లేకుండా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్ విడుదల చేయాలంటూ విద్యార్థుల ధర్నా

**నిర్మల్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**

పెండింగ్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు వివేకానంద చౌరస్తా వద్ద ధర్నా చేపట్టారు. జిల్లా కన్వీనర్ దినేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రూ.8,900 కోట్లస్కాలర్షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలన్నారు. లేకపోతే ఆందోళన చేస్తామన్నారు.







## ముంపు బాధితులతో కవిత సమావేశం

### ఎకరాకు రూ. 50 వేల పరిహారం ఇవ్వాలి..

నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం యంచ గ్రామంలో 'జాగృతి జనం బాట' కార్యక్రమాన్ని కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గోదావరి పరివాహక ప్రాంతం నవీపేట మండలంలో గతంలో ఎన్నడూ లేనంత నష్టం జరిగిందన్నారు. ఇది దేవుడు చేసింది కాదు. ఈ సారి ఈ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు చేసిన పాపమని మండిపడ్డారు. పొలాల్లో పది రోజులు నీళ్లు నిలబడి ఉన్నాయని, అంతకు ముందు మనం వరదలు వచ్చిన తట్టుకునే విధంగా సిద్ధంగా ఉండే వాళ్లమన్నారు. ఈ ప్రభుత్వానికి ఆ సోయి లేదు. యూరియ కూడా ఇవ్వటానికి సరైన ప్రణాళిక లేదని విమర్శించారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో మరో మారు పంట నష్టంపై సర్వే నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. 'ఎకరానికి రూ.50 వేల పరిహారం రైతులకు అందించాలన్నారు. వరద ముంపు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సందర్శించి నష్టాన్ని అంచనా వేయించాలని, రైతుల సమస్యలను రాజకీయంగా చూడకుండా.. ఆదుకునేందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మంత్రి తుమ్మల కృషి చేయాలని కోరారు. వరంగల్ లో రైతు డిక్లరేషన్ పేరు చెప్పి ఏమీ చేయలేదు. రెండేళ్లు అనేకం భరించామన్నారు. మహిళలకు రూ. 2500, తులం బంగారం ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఆ ఊసే ఎత్తటం లేదని, రేవంత్ రెడ్డి నోటికి మొక్కాలి. ఆయన తులం బంగారం ఇస్తా అన్న తర్వాత రేట్లు భారీగా పెరుగుతున్నాయన్నారు. ధరలు ఆకాశానికి అంటకముందే తులం బంగారం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.

**నవీపేటలో 5వేల ఎకరాలు**

నవీపేట మండలంలోని 9 గ్రామాల్లో 5 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, తహసీల్దార్లు తప్పుడు లెక్కలు రాశారని ఆరోపించారు. కలెక్టర్ మళ్లీ అధికారులను పంపించి నీతిగా నిజాయితీగా లెక్కలు రాయించాలని కోరారు. పది రోజుల పాటు పంట మునగటంతో రైతులు పుట్టెడు శోకంలో ఉన్నారని, వారికి ఒక్క రూపాయి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. కలెక్టర్ నవీపేట్ మీరే వచ్చి విజిట్ చేయాలని కోరారు. ఈ జిల్లా మంత్రి సుదర్శన్ రెడ్డి రైతుల సమస్యపై శ్రద్ధ పెట్టాలని, మీరు చెబితే తప్పకుండా కలెక్టర్ వింటారన్నారు.





# జనం కోసం.. బైలెల్లే..

**మొదలైన కవిత జాగృతి జనం బాట**
**భారీగా తరలివచ్చిన స్వాగతించిన ప్రజలు**
**అమరవీరుల కుటుంబాలకు క్షమాపణ..**
**న్యాయం జరిగే వరకు పోరాడుతానని హామీ**

ప్రభాత సమాచారం: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. ఏ ఆశయాల కోసం వారు ప్రాణత్యాగం చేశారో అవి నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'జాగృతి జనం బాట' పేరుతో 33 జిల్లాలు, 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించనున్న కవిత తొలిరోజు శనివారం నిజామాబాద్ బయలుదేరారు. అంతకుముందు గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తెలంగాణ కోసం 1200 మంది అమరులైతే 580 మందికి మాత్రమే న్యాయం జరిగిందని, ప్రతి అమరవీరుల కుటుంబానికి కోటి రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని ప్రమాణం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అనేక మంది అమరులయ్యారని, వారి త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామన్నారు. ఏ ఆశయాల కోసం వారు అమరులయ్యారో వాటిని ఎంత వరకు సాధించుకున్నామో ఆలోచించుకోవాలన్నారు. పేగులు తెగేదాక కొట్లాడిన ఉద్యమ కారుల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో కూడా ఆలోచించాలని చెప్పారు. నేటికీ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పేరుతో ఉద్యమం చేస్తోందని గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను మంత్రిగా లేకపోయిన సరే ఎంపీగా, ఎమ్మెల్సీగా కొనసాగినని, అప్పుడు అమరవీరుల కుటుంబాలాకు ఇంకో రూపంలోనైనా డబ్బులు ఇవ్వాలని అంతర్గత వేదికల్లో చెప్పానని పేర్కొన్నారు. అమరుల కుటుంబం కోసం తాను ఇంకా ఎక్కువగా కొట్లాడేది ఉండేనని, ఈ సందర్భంగా అమరవీరులకు, వారి కుటుంబాలను చేతులెత్తి క్షమాపణ చెప్పారు. ప్రతి అమరవీరుల కుటుంబానికి కోటి రూపాయలు వచ్చే విధంగా పోరాటం చేస్తానని ప్రమాణం చేస్తున్నానని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వం కోటి రూపాయలు ఇవ్వకపోతే ప్రభుత్వాన్ని మార్చి వచ్చే ప్రభుత్వంతో నైనా వారికి న్యాయం జరిగేలా చేస్తానని స్పష్టం చేశారు. ఉద్యకారుల లిస్ట్ మొత్తాన్ని ప్రజాదర్బార్ పెట్టుకొని తయారు చేద్దామని సూచించారు. ఆ ఉద్యమకారులందరికీ పెన్షన్ వచ్చే వరకు విరామం లేకుండా పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.

**మీరు రండి..**

33 జిల్లాలు 119 నియోజకవర్గాల్లో 'జనం బాట' పేరుతో జనం కోసం బయలుదేరుతున్నానని, అమరవీరుల కుటుంబాలు సైతం రావాలని, అందరం కలిసి పోరాటం చేద్దామని కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీ నెరవేరే వరకు ఈ ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచాల్సిందేనని అన్నారు. అందరు బాగుండలంటే సామాజిక తెలంగాణ రావాలని స్పష్టం చేశారు. జాగృతి ఇప్పటికే బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తోం ది. వాటిని సాధించుకుంటామన్నారు. ఎస్సీలు, ఎస్టీల కోసం పోరాటం చేస్తున్నామని, మైనార్టీలకు రిజర్వేషన్లు ఉండాలని జాగృతి ఎప్పుడో చెప్పిందని గుర్తు చేశారు. అందరూ బాగుంటేనే అందమైన బతుకమ్మ లాగా తెలంగాణ ఉంటుందని పేర్కొన్నారు. ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కోసమే సామాజిక తెలంగాణ కావాలని, అందుకోసమే తాను జనం బాట కార్యక్రమాన్ని చేపడుతున్నానని తెలిపారు. ప్రభుత్వానికి అసలు సోయిలేదని, తెలంగాణ తల్లి చేతుల్లోంచి బతుకమ్మను తీసేయటం మన గుండెల్ని మెలి పెట్టినట్లైందన్నారు. మళ్లీ తెలంగాణ తల్లి చేతుల్లోకి బతుకమ్మ వచ్చే వరకు పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.

# నా ఓటమి ఓ కుట్రనా? కాదా?

- నిజామాబాద్ బీఆర్ఎస్ కార్యకర్తలు ఆలోచించాలి.
- 20 ఏళ్లుగా కేసీఆర్, టీఆర్ఎస్, బీఆర్ఎస్ కోసం పనిచేశా.
- ఇంటి గుట్టు బయట పెట్టి...
- కుట్ర చేసి నన్ను బయటకి పంపించారు.
- ఇప్పుడు నా దారి నేను వెతుక్కుంటున్నా.
- ఈ జిల్లా బిడ్డగా, కోడలిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చా.
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

ప్రభాత సమాచారం: నిజామాబాద్ జిల్లా తన మెట్టినిల్లు... ఎంపీగా ఎమ్మెల్సీగా తనకు పట్టం కట్టి తన రాజకీయ జీవితానికి శ్రీకారం చుట్టిన జిల్లా. ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడానికి ఇక్కడి నుంచే 'జాగృతి జనం బాట'ను ప్రారంభించానని కల్వకుంట్ల కవిత తెలిపారు. మీ బిడ్డగా ఎంతో ఉత్సాహంతో తనను స్వాగతించి అక్కున చేర్చుకున్న నిజామాబాద్ జిల్లా ఆడబిడ్డలకు, అన్నదమ్ములకు, ఘన స్వాగతం పలికిన యువతకు నిండు హృదయంతో కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కవిత చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజామాబాద్ లో తన ఓటమికి కుట్ర జరిగిందని కవిత ఈ సందర్భంగా వెల్లడించారు. 5 నెలలుగా జరుగుతున్న రాజకీయ పరిణామాల కారణంగా నిజామాబాద్ రాలేకపోయానని కవిత పేర్కొన్నారు. ఇన్ని రోజుల తర్వాత ఇక్కడికి రావటం సంతోషంగా ఉందన్నారు. నిజామాబాద్ కోడలిగా.. ఎప్పటికైనా ఈ గడ్డలోనే కలిసిపోతానని అన్నారు.

**27ఏళ్ల వయసులోనే..**

ఉద్యమంలోకి 27 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు వచ్చనిని కల్వకుట్ల కవిత తెలిపారు. 20 ఏళ్లుగా తెలంగాణ కోసం, కేసీఆర్ కోసం, టీఆర్ఎస్, బీఆర్ఎస్ కోసం పనిచేశానని చెప్పారు. మీ కోడలిగా, బిడ్డగా నాకు ఎన్ని కష్టాలు ఎదురైనా సరే సహనంతో ఎదురు చూశానని, తాను బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఏమీ చేయలే. కానీ నన్ను కుట్ర చేసిన పంపించారని ఆవేదన వ్యక్తంచేశారు. నిజామాబాద్ లో నా ఓటమి కుట్రనా కాదా అనేది బీఆర్ఎస్ కార్యకర్తలు ఆలోచించాలని సూచించారు. ఇక్కడ ఏం కుట్ర జరిగిందో చిన్న పిల్లలను అడిగిన సరే చెబుతారన్నారు. ఎన్ని అవమానాలు జరిగినా సరే నాన్న, బీఆర్ఎస్ మీద ప్రేమతో భరించానని తెలిపారు. కానీ ఇంటి గుట్టు బయట పెట్టి నన్ను ఇబ్బంది పెట్టారు. నన్ను పార్టీ నుంచి పంపించారు. ఈ సమయంలో మీ ఆశీర్వాదం కావాలని మీ ముందుకు వచ్చానని, తొలి అడుగు మన గడ్డ మీది నుంచే వేయాలని వచ్చానని తెలిపారు.



# రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కోపరేటివ్ జిల్లా అధికారి

**మంచిర్యాల, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాలో ఏసీబీ అధికారుల దాడులు అవినీతి అధికారుల గుండెల్లో పరుగులు పెట్టిస్తున్నాయి. శనివారం మంచిర్యాల జిల్లా సహకార శాఖ అధికారి రాథోడ్ బిక్కు నాయక్ పట్టణంలోని తన నివాసం వద్ద రూ.2 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఏసీబీ ఆదిలాబాద్ ఏఎస్పీ మధు తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ సహకార జిల్లా ఇన్‌చార్జి అధికారిగా పని చేస్తున్న సమయంలో అక్కడ పని చేస్తున్న ఓ ఉద్యోగి గత సంవత్సరం నవంబర్‌లో సస్పెండ్ కు గురయ్యాడు. సదరు ఉద్యోగికి సంబంధించి పెరిగిన వేతనాలు మంజూరు, సస్పెండ్ ఎత్తివేయడం విషయంలో రూ.7లక్షలను లంచంగా డిమాండ్ చేశాడు. మొదటి విడతగా రూ. 2 లక్షల ఇచ్చే క్రమంలో ఏసీబీ అధికారులు శనివారం ఉదయం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఎవరైనా ప్రభుత్వ అధికారి వారు చేయవలసిన పనులకు లంచం డిమాండ్ చేస్తే 1064కు, 9154388963 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

# రాష్ట్ర స్థాయిలో స్విమ్మింగ్ పోటీల్లో కోచ్‌ల సత్తా

## జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని ఆకాంక్ష




**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో కూడా ప్రతిభను చాటాలని ఓలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్దన్ రెడ్డి అన్నారు. ఈనెల 19న హైదరాబాద్లో 10వ తెలంగాణ మాస్టర్స్ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ చాంపియన్షిప్ లో ఇందిర ప్రియదర్శిని స్టేడియం స్విమ్మింగ్ కోచ్లు రాణించడంతో శనివారం వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోచ్ చంద్రకాంత్ 50 మీటర్ల ఫ్రీ స్టైల్లో బంగారు పతకం,100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ లో కాంస్య పతకం, 50 మీటర్ బ్రెస్ట్ స్ట్రోక్, బ్యాక్ స్ట్రోలో కాంస్య పతకం, అలాగే మరో కోచ్ వంశీకృష్ణ 200 మీటర్ ఫ్రీస్టైల్లో రజత, 50 మీటర్ ఫ్రీస్టైల్లో రజత, 50 మీటర్ల బ్రెస్ స్ట్రోక్లో కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. వీరు నవంబర్ 21 నుంచి 23వ తేది వరకు హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయించారని అలాగే స్పూర్తితో జాతీయ స్థాయిలో కూడా ప్రతిభను చూపాలన్నారు. ఇందులో డీవైఎస్ఓ జక్కుల శ్రీనివాస్, గిరిజన క్రీడాలాభివృద్ధి అధికారి పార్థసారథి, స్విమ్మింగ్ ఫుల్ నిర్వాహకులు, జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాష్ట్రపాల్ జాబాడే, ప్రమెద్, శ్రీనివాస్ గౌడ్, రాజు, కార్తీక్ పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ పట్టణాబివృద్ధికి

# రూ.15 కోట్ల నిధులు

## ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తాజాగా రూ.15 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ వెల్లడించారు. పట్టణంలో వివిధ 52 అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని మే 17వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ లోని సచివాలయంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ నిధులతో పలు వార్డుల్లో సీసీ రోడ్లు, మురికి కాలువలు, బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు గాంధీ పార్క్ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నిధులను మున్సిపాలిటీ లో ప్రాథమిక సదుపాయాల అభివృద్ధికోసం వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

# మాజీ ఎంపీపీ కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు

## ఐదుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు



**బెల్లంపల్లి, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలం బట్వానపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కిడ్నాప్ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఐదుగురు వ్యక్తులను శనివారం తాళ్ల గురిజాల పోలీసులు అరెస్టు చేసినట్లు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఈనెల 23న బెల్లంపల్లిలోని రోజ్ గార్డెన్ సమీపంలో గుర్తుతెలియని వాహనంలో కొందరు వ్యక్తులు మాజీ ఎంపీపీ గోమాత శ్రీనివాస్‌ను అపహరించినట్లు అతని భార్య అమృత తల గురజాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు వాహనం కదలికలపై ప్రత్యేక దృష్టి సారించారు. వాహనం బెల్లంపల్లి నుంచి భీమిని, కన్నెపల్లి, కాగజ్ నగర్, అసిఫాబాద్ మీదుగా రాజురా చేరుకొని అక్కడ నుంచి ఆదిలాబాద్, హైదరాబాద్ వరకు తీసుకెళ్లారు. శుక్రవారం జన్నారం అటవీ చెక్‌పోస్టు సమీపంలో వాహనాన్ని గుర్తించిన పోలీసులు.. శ్రీనివాస్‌తో పాటు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గతంలో శ్రీనివాస్ మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన బండిసాగర్ అనే వ్యక్తికి తాండూరు మండలం అచలాపూర్ శివారులో 42 ఎకరాల భూమిని విక్రయించడానికి ఒప్పందం చేసుకున్నారు. అందుకు ముందుగా రూ.80 లక్షలు తీసుకున్నాడు. మిగతా డబ్బు అడిగితే రేపు మాపు అంటూ కాలం వెళ్లదిస్తున్నాడు. దీనితో సదరు వ్యక్తి రామకృష్ణాపూర్ పోలీసులను ఆశ్రయించాడు. గోమాత శ్రీనివాస్‌తో పాటు మరో ఆరుగురుపై కేసు నమోదైంది. పలుమార్లు నగదు అడిగినా ఇవ్వకపోవడంతో సాగర్.. బెల్లంపల్లికి చెందిన సంపత్ అనే వ్యక్తితో పథకం రచించాడు. బెదిరిస్తే డబ్బులు వస్తాయని భీమేష్, సాయి తేజ, సాదిక్, సంపత్లతో రూ.2.40 లక్షలకు ఒప్పందం కుర్చుకుని ఈ నెల 23న శ్రీనివాస్‌ను కిడ్నాప్ చేశారు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి 24 గంటల్లోనే కేసును ఛేదించారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఖానాపూర్, అక్టోబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ పట్టణంలోని మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. క్వింటాల మొక్క జొన్నల ధర రూ.2400గా నిర్ణయించారని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు మక్కలను ప్రైవేట్ వ్యాపారులు, దళారులకు విక్రయించకుండా పీఏసీఎస్ కేంద్రాల్లోనే విక్రయించాలని రైతులకు సూచించారు. తహసీల్దార్ సుజాత, ఏడీఏ సుజాత, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

